

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 135 | ఎడిటర్ : బరిగెల శివ | శనివారం 12, ఏప్రిల్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# హంతకులకు ఊరట సామాన్యులపై చర్యలు

ప్రజాస్వామ్యం తలదించుకునేలా పాలకుల పాలన కొనసాగుతుంది

పాస్టర్ హత్య కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించాలి

లక్షల మంది క్రైస్తవులు రోడ్లపైకొచ్చి శాంతి నిరసనలు, ర్యాలీలు చేస్తున్నారు

పాస్టర్ అజయ్ బాబుపై తప్పుడు కేసు పెట్టిన సీఐపై చర్యలు ఎక్కడ

ప్రభుత్వాలు ప్రజలకు మేలు చేయాలి కానీ ప్రాణాలు పోతుంటే చూసుడేంది

అనుమానాస్పద కేసులో హంతకుల ఆనవాళ్లు కనిపించడం లేదా.!

దేశంలో ఎక్కడా లేనివిధంగా శాంతి భద్రతల విషయంలో పూర్తిగా విఫలమైన ఆంధ్ర ప్రభుత్వం

మేధావుల సూచనలు సమాజానికి చాలా అవసరం

ఊర కుక్కలు మొరిగినట్టు మొరిగేటోళ్లను పోలీస్ అధికారులు ఊరికే వదిలేస్తున్నారు

అసాంఘిక శక్తులు అసత్యాలను ప్రాబగండ చేస్తున్నారు

అధికారుల విచారణ పాస్టర్ హత్యకు వ్యతిరేకంగా హంతకులకు,ప్రభుత్వానికి అనుకూలంగా సాగుతుందా!?

డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పాస్టర్ ప్రవీణ్ పగడాల మరనణాంతరం తను విశ్వసించిన క్రీస్తు సువార్త ప్రకటించడం పదింతలు రెట్టింపుగా మొదలైందని డాక్టర్ బరిగెల శివ పూర్తి విశ్వాసాన్ని ప్రకటించారు. దేశం మొత్తం ఒక్కసారిగా గూగుల్ సెర్చ్ చేస్తూ పాస్టర్ ప్రవీణ్ పగడాల అద్భుతమైన బోధనలను సువా ర్తలను దేవుని వాక్యాలను రక్షణ టీవీలోని తన డిబేట్ మేధస్సును వింటున్నట్లుగా గూగుల్ పరిశీ లిస్తున్న వాళ్ల సంఖ్య వెల్లడిస్తుందన్నారు. ఒక వ్యక్తి మరణం ఇంతటి ప్రభావాన్ని చూపిస్తుండడం దేశంలో ఎవరికి సాధ్యం కాదన్నారు. తన జ్ఞానం ఒక నిఘంటువు తన పరిజ్ఞానం ఒక వ్యవస్థ లాంటి దని తన వ్యక్తిగత జీవితాన్ని క్రమశిక్షణ పద్ధతిలో ఏర్పాటు చేసుకొని దేవుని సువార్తను ప్రకటించి.... దేవుని కొరకు హతసాక్షిగా మారాడని అభివర్ణించారు. క్రైస్తత్వానికి చెందిన ఉన్నతమైన వ్యక్తులలో ప్రపంచంలోనే ఆణిముత్యంలా ఎదిగిన డాక్టర్ ప్రవీణ్ పగడాల తను నమ్మిన జీవిత సత్యాన్ని యావత్ ప్రపంచం నమ్మే విధంగా ధైర్య సాహసాలను ప్రదర్శించడం ఎవరి - మిగతా 2లో..

## వైభవంగా ఒంటిమిట్ట కళ్యాణోత్సవం

### పట్టువస్త్రాలు సమర్పించిన చంద్రబాబు దంపతులు



**కడప,ఏప్రిల్11(జై భీమ్ న్యూస్):**

వైఎస్సార్ కడప జిల్లా ఒంటిమిట్టలో శ్రీకోదండరామస్వామి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. వేలాదిగా భక్తులు హాజరై రామయ్య కళ్యాణాన్ని తిలకించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు ఒంటిమిట్టకు చేరుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. స్వామివారి కల్యాణం చూసేందుకు భారీ సంఖ్యలో భక్తులు ఒంటిమిట్టకు చేరుకున్నారు. కల్యాణోత్సవం నిర్వహణకు తితిదే, జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. 52 ఎకరాల విస్తీర్ణంలో కల్యాణ వేదికను ఏర్పాటు- చేశారు. ఈ వేదికకు ఎదురుగా రెండు వైపులా భక్తులు కూర్చోవడానికి 147 గ్యాలరీలు సిద్ధం చేశారు. భక్తులు కల్యాణాన్ని వీక్షించేందుకు 13 భారీ ఎల్ఈడీ తెరలు అమర్చారు.

## ఐమాక్స్ సమీపంలో పూలే విగ్రహ ఏర్పాటు


### స్థలాన్ని పరిశీలించిన సిఎం తదితరులు



**హైదరాబాద్,ఏప్రిల్11(జై భీమ్ న్యూస్):**

అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఉన్న సచివాయ సమీపంలో పూలే విగ్రహం ఏర్పాటుపై ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈ మేరకు నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు స్థలాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎంతో పాటు- స్థల పరిశీలనలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, బీసీ సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు ఉన్నారు. ఇక్కడ ఉన్న స్థలంలో విగ్రహ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని అధికారులకు సిఎం సూచించారు. స్థలం సర్వే చేసి పూర్తి స్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని అధికారులను సిఎం ఆదేశించారు. అలాగే భవిష్యత్ లో ట్రాఫిక్ తదితర సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుని డిజైనింగ్ చేయాలని అధికారులకు సూచించారు.

## కొత్త నియామకాలకు.. కొండన్ని అడ్డంకులు




పాత నియామకాల్లో నాణ్యత లోపాలను సవరించేదన్నడు

భారత రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న పాత రిక్రూట్మెంట్ బోర్డ్ నియామక ప్రక్రియ

ఆయా విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అధ్యాపకులపై కోర్టు కేసులు ఉన్నాక రోస్టర్ ఎలా పాటిస్తారు

ఉన్నత విద్యా మండలి అధికారులను అభినందించాలి

జీవో నెంబర్ 21 అన్ని విశ్వవిద్యాలయాల్లోని 100 రోస్టర్ పాయింట్ ను అనుసరించగలదా!?

ప్రస్తుత నియామకాల్లో చేర్చబోయే ఈడబ్ల్యూఎస్ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఎలా పొందుపరుస్తారు

జీవో నెంబర్ 21 మార్గదర్శకాలు జీవో నెంబర్ 15కు అనుకూలమా వ్యరేకమా.!?

ఆయా విశ్వవిద్యాలయాలలో రద్దయిన పాత నియామకాల పరిస్థితి ఏంది

డాక్టర్ బరిగెల శివ

4

## యువత అన్ని రంగాలల్లో ముందుకు రావాలి

### రానున్న ఎన్నికల్లో యువతకే ఎక్కువ అవకాశలు మాజీమంత్రి కేటీఆర్

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహన అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావుని హైదరాబాదులో తెలంగాణ భవణంలో మర్యాదపూర్వం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు భవిష్యత్తు యువతతే అని అన్నిరంగాల్లో యువత ముందుకు రావాలని కమిట్మెంట్తో సిన్సియర్ గా పనిచేస్తే మంచి అవకాశాలు వస్తాయని వారు అన్నారు. కష్ట పడి పనిచేసిన కార్యకర్తలను పార్టీ ఎప్పటికి కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ అన్నారు. ఈ నెల 27న జరగబోయే పార్టీ ఆవిర్భావ రాజతోత్సవ సభను విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యార బాలకృష్ణ, జున్న రాజు యాదవ్, బొమ్మాల శంకర్ పాల్గొన్నారు.



జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

# హంతకులకు ఊరట "సామాన్యుల"పై చర్యలు

మొదటి పేజీ తరువాయి

హంతకులకు ఊరట "సామాన్యుల"పై చర్యలు

తరం కాదన్నారు. చావు తన ముందు నడుస్తుందని తెలిసినప్పటికీ అది ఎప్పుడు ఎలా సంభవిస్తుందో తన వ్యక్తిగత జీవన పరిణామాలు ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నప్పటికిని తనలో ఉన్న దేవుని విశ్వాసాన్ని బలపరచాడే తప్ప తన ప్రాణం గూర్చి ఎక్కడ లెక్క చేయలేదన్నారు. అతి కిరాతకంగా చంపబడిన వ్యక్తుల్లో పాస్టర్ ప్రవీణ్ పగడాల ఒకరైనప్పటికిని దానిని నిస్సహాయ స్థితిలో చూపెట్టడానికి ప్రభుత్వాలు, అధికారులు ,మీడియా, సోషల్ మీడియా అంతా ఏకమై హత్య కేసును తప్పుదారి మల్లిస్తుంటే.... మతం పేరిట ఉన్మాదుల్లా తయారైన కొంతమంది వితండవాదులు ఊర కుక్కల్లా మొరుగుతూ యూట్యూబ్ ఛానల్స్ జయించగా కూర్చొని మతోన్మాద క్రియలను బలపరుస్తూ క్రైస్తవ సమాజాన్ని రెచ్చగొడుతూ పోలీసు అధికారులతో కేసులు పెట్టిస్తూ ఎవని సక్కినవాడు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్నారన్నారు. పోలీస్ అధికారుల కక్ష సాధింపు చర్యలను చూస్తుంటే ప్రవీణ్ పగడాల హత్య జరగడానికి ముందు పోలీస్ అధికారులకు సమాచారం ఉన్నట్లుగా భిన్నమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. భారత రాజ్యాంగాన్ని రక్షించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ కంకణం కట్టుకొని యుద్ధ వీరుల్లాగ ముందుకు సాగుతుంటే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిజెపితో చేతులు కలిపి రాజ్యాంగాన్ని నామరూపం లేకుండా చేయాలని కుట్రలు పన్నుతుందన్నారు. పాస్టర్ హత్య కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించాల్సిన మీడియా ప్రతినిధులు అసాంఘిక శక్తులను ప్రోత్సహిస్తున్నాయన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా శాంతిభద్రతల విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెనుకబాటుతనాన్ని ప్రదర్శిస్తుండడం ప్రత్యక్షంగా ఇప్పుడు జరుగుతున్న సంఘటనల దృష్ట్యా వెల్లడి గావించబడుతుందన్నారు. కేసుకు సంబంధించిన విషయాలను వ్యక్తిగత భావాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్న రాజ్ బోడా లాంటి సోదరులపై సుమోటో కేసు కట్టిన పోలీస్ అధికారులు పాస్టర్ ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మృతి పట్ల తెలుగు రాష్ట్రాలనే కాకుండా యావత్ భారతదేశాన్ని యావత్ ప్రపంచాన్ని తప్పుదోవ పట్టించే విధంగా ట్విట్టర్ వేదికగా యాక్సిడెంట్ అని పోస్ట్ చేసిన ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ పై కూడా సుమోటో కేసు నిర్వహించాలన్నారు.సోషల్ మీడియాలో యాక్సిడెంట్ అంటూ అసత్య ప్రచారాలు చేయడమే కాకుండా పాస్టర్లను విచక్షణ రహితంగా తిడుతూ అనుమానాస్పద కేసుగా కేసు కట్టిన సీఐపై చర్యలు తీసుకోవాలని డిఎస్పికి వినతిపత్రం ఇచ్చి వదిలేసిన మహాసేన రాజేష్ పై సుమోటో కేసు నిర్వహించాలన్నారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులో ఆర్టికల్ 19(1)19(ఎ) ప్రకారం ప్రతి పౌరుడు రాజకీయ నాయకులను విమర్శించే హక్కులు వ్యక్తిగత భావ స్వేచ్ఛ ప్రకటన ద్వారా తెలుపుకోవచ్చన్నారు. అలాంటప్పుడు ప్రవీణ్ పగడాల హత్య కేసుకు అనుకూలంగా సోషల్ మీడియాలో మాట్లాడుతున్న ప్రతి వ్యక్తులపై కేసులు కడుతుండడమే కాకుండా పాస్టర్ అజయ్ బాబు లాంటి పరిజ్ఞానమంతమైన యువ క్రైస్తవ పాస్టర్ ను అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపించారన్నారు. పోలీస్ అధికారులు ప్రభుత్వానికి తలొగ్గి చేస్తున్న అక్రమ కేసుల పరంపర ఈరోజు వరకు ప్రభుత్వ మెప్పుతో ఆనందపడవచ్చునేమోగానీ న్యాయస్థానాలలో విచారణ జరగాల్సి వచ్చినప్పుడు చుక్కలు చూస్తారని సంగతిని మర్చిపోవద్దన్నారు. పాస్టర్ హత్య కేసును పోలీస్ అధికారులు అనుమానాస్పద మృతిగా కేసు కట్టగా అందులో హంతకుల ఆనవాళ్లు ఎందుకు కనబడడం లేదంటూ ప్రశ్నించారు. పోలీసు అధికారుల విచారణ పాస్టర్ అనుమానాస్పద మృతిపై జరుగుతుందా.... న్యాయం కోసం పోరాడుతున్న సామాన్యులపై అక్రమ కేసులు కట్టే విధంగా జరుగుతుందా అర్థం కావడం లేదన్నారు. అసాంఘిక శక్తులకు రక్షణ కల్పిస్తే పోలీసు వ్యవస్థపై ప్రజలకు ఏ విధమైన నమ్మకం ఉంటుందో తెలిపాల్సిన బాధ్యత పోలీసు వ్యవస్థకు, ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ పోలీస్ ఉన్నతాధికారికైనా ప్రజలను రక్షించాలని బలమైన దృఢ సంకల్పం పక్కాగా అలాంటిది కేసు విచారణ ఏ కోణంలో జరుగుతుందో ప్రస్తుతం జరిగే పరిణామాలు ఎటు దారితీస్తున్నాయో ఎవరికీ అర్థం కాకుండా పోతుందన్నారు నాయకులపై మాట్లాడితేనే కేసులు కడితే ఎన్నికల మేనిఫెస్టోలో అసాధ్యమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వ పెద్దలు మేనిఫెస్టోలో అంశాలను అమలు చేయని నాయకులపై పోలీసు అధికారులు సుమోటో కేసు పెట్టి దమ్ముందా అంటూ సూటిగా అడిగారు. ప్రభుత్వాలు ఐదు సంవత్సరాలకు ఒకసారి వస్తువు పోతూ ఉంటాయి గానీ ప్రజాస్వామ్య వ్యవస్థ,ప్రజలు ఎల్లకాలం ఉంటారన్న సంగతిని ప్రజారక్షణదారులైన పోలీస్ అధికారులు గుర్తించాలన్నారు. మీడియా ఛానల్ యజమానులారా బ్రోకర్ గాళ్లను టీవీలలో కూర్చోబెట్టుకొని సమాజానికి చిల్లర సందేశాలను చేరవేయొద్దన్నారు. జర్నలిజం అంటే జవాబుదారీతనంగానీ ..... దిగజారుడుతనం కాదన్నారు. తెలుగు రాష్ట్రాలలో పాస్టర్ కేసు విచారణ పట్ల సూచనలు సలహాలు సందేశాలు ఇవ్వడానికి ఉన్నతమైన మేధావులు కోకొల్లలంగా ఉన్నారన్నారు. రిటైర్డ్ పోలీస్ అధికారులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారులతో పాటు పరిణితి చెందిన రాజకీయ నాయకులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన పండితులు ఉన్నారని వాళ్లంతా ముందుకొచ్చి పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య జరిగిన విషయాన్ని తెలుగు రాష్ట్రాల సమాజానికి తెలియజేయాలన్నారు. కేసు విచారణ కొనసాగిస్తున్న పోలీస్ అధికారులు అంత స్పష్టంగా సోషల్ మీడియాలో కొనసాగుతున్న అసత్యపు వీడియోలపై విచారణకు సంబంధం లేదని తెలియజేస్తున్నప్పటికిని దానికి వ్యతిరేకంగా దుర్మార్గమైన కోణంలో నేటికీ విచారణకు వ్యతిరేకంగా దుష్ప్రచారాలు కొనసాగిస్తుండడం వాటన్నిటికి యూట్యూబ్ ఛానల్ యజమానులు మీడియా ప్రతినిధులు సహకారంగా నిలుస్తుండడం ఎంతటి మోసం అన్నారు. ఉన్నతమైన మేధావులు కేసు విచారణలో ఏం కనుగొంటున్నారో ఇప్పటివరకు తెలియజేయకపోవడం రాజకీయ తలవంపా ...వ్యక్తిగత స్వలాభాలా... వెలుగులోనికి రావాల్సి ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రవీణ్ పగడాలపై ఎందుకంత కోపమా ఏమీ తెలియడం లేదన్నారు. పాస్టర్ కుటుంబ సభ్యులు విచారణ అధికారులపై విశ్వాసం ప్రకటిస్తుంటే కొంతమంది అసాంఘిక శక్తులు పోలీస్ అధికారుల విచారణ సైతం రెచ్చగొట్టే విధంగా చిల్లర పోస్టులు పెడుతూ ఊర కుక్కల్లా అరుస్తున్నారన్నారు. స్వయాన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళలపై అసత్యపు ప్రచారాలను తప్పుడు కామెంట్స్ ను కొనసాగిస్తున్న సోషల్ మీడియా దారులపై కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని ఇదే మీకు చివరి అవకాశం అంటూ హెచ్చరిస్తున్నప్పటికిని పాస్టర్ ప్రవీణ్ పగడాల సతీమణి జెస్సికా పగడాల తన తల్లి తన కూతుర్లు తన బంధుమిత్రులు తన సోదరీమణులు" స్త్రీ"లేనన్న సంగతి ప్రభుత్వానికి పోలీస్ అధికారులకు ఎందుకు కనిపించడం లేదన్నారు. సోషల్ మీడియా దారుల చిల్లర ఆగడాలు చివరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితాన్ని కూడా వదిలిపెట్టలేదన్న సంగతిని ఎవ్వరం మర్చిపోవద్దన్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశ వ్యాప్తంగా అందరి మదిలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణంపై వందలాది అనుమానాలు మెదులుతుండగా వాటిని నివృత్తి పరచాల్సిన ప్రభుత్వం ప్రభుత్వం తరఫున విచారణ అధికారులు కేసును తప్పుదారి పట్టిస్తుండడంతో కోట్ల సంఖ్యలో తన కుటుంబంపై సానుభూతి పెరిగిందన్నారు. చివరకు హిందువులు, ముస్లింలు ,మతాలకతీతంగా కులాలకు అతీతంగా, జాతులకు అతీతంగా రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రభుత్వ అధికార వ్యవస్థలకు అతీతంగా ప్రవీణ్ పగడాల కుటుంబంపై ప్రేమానురాగాలను కనపరుస్తున్నారంటే పాస్టర్ ప్రవీణ్ పగడాల జీవితం ఎంతటి సార్థకతను ఎంతటి సాఫల్యతను కనపరచిందో ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు.దాన్ని పసిగడుతున్న బాహ్య ప్రపంచ మేధావులు అంతా ఏకమై ప్రమాదంలో పడుతున్న భారత రాజ్యాంగాన్ని సామాన్య పౌరుల రక్షణను కాపాడుకోవడంలో వాళ్ల వంతు సహకారం అందిస్తూ వ్యక్తిగతంగా సమాజాన్ని బలోపేతం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కేసులో తప్పుడు ఆధారాలను సృష్టిస్తున్న ఎంతటి వాళ్ళైనా ఇటు సమాజం ముందు అటు న్యాయస్థానాల ముందు మరోవైపు అత్యున్నత న్యాయస్థానాల ముందే కాకుండా అమెరికా లాంటి అత్యున్నత దేశంలోని క్రిమినల్ న్యాయస్థానంలో సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉండాలన్నారు. జరిగిన సంఘటనను బట్టి నిజాయితీని నిర్ధారించి సమాజానికి తెలిపాల్సిన అధికారులు నిజాయితీని ప్రదర్శించడంలో అలసత్వం ప్రదర్శించడం వెనకాల ముమ్మాటికి రాజకీయ కుట్రలే దాగున్నాయని తెలుపుతూ హంతకులు ప్రభుత్వాల కనుసందల్లో భద్రంగా ఉన్నారని వాళ్లకు ఎలాంటి డోకా ఉండదని ప్రభుత్వం తరఫున పెద్ద నాయకులు హామీ ఇస్తున్నట్లుగా కేసు విచారణ కొనసాగుతుందని ఇరు రాష్ట్రాల ప్రజలతో పాటు యావత్ క్రైస్తవ సమాజం మండిపడుతుందన్నారు. క్రైస్తవుల ఐక్యతపై చిల్లర కామెంట్స్ చేస్తున్న చెత్త వెధవలను పోలీస్ అధికారులు కఠినంగా శిక్షించాలని ప్రత్యేకించి కోరారు.

# కాంట్రాక్ట్ అధ్యాపకుల కష్టాలు తీర్చండి





**కాకతీయ విశ్వవిద్యాలయ బలోపేత నిర్మాణంలో మేమే ప్రధానులం**

**కండ్ల ముందే మా జీవితాలను ఆగం చేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా**

**సహకరించి మేలు చేయాలని పశ్చిమ ఎమ్మెల్యేను కోరిన కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం నేతలు**

**కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సమస్య సీఎం దృష్టికి తీసుకెళ్తాను**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ తో ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించుకొని, ఆందోళనలకు పూనుకుంటున్న సందర్భంలో నేడు కాకతీయ యూనివర్సిటీలో కేయూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు చేస్తున్న ధర్నాకి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేసి కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల డిమాండ్స్ ప్రభుత్వం దృష్టిలో ఉన్నాయని తప్పకుండా సీఎం పరిష్కరిస్తారని నమ్మకం ఉందని, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఆందోళన చెందవద్దని ఆయన అన్నారు. అంతకుముందు కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు నుండి రాష్ట్ర కోఆర్డినేషన్ కమిటీ పిలుపులో భాగంగా నిరసన ర్యాలీని కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు కేయూ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ వరకు నిర్వహించి అనంతరం ధర్నా చేయడం జరిగింది. అదేవిధంగా ఈ ధర్నాకు టీచర్ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్ రెడ్డి విచ్చేసి గతంలోనే మీ సమస్యను ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకుపోయినానని, రెండు మూడు రోజుల్లో సీఎం అపాయింట్మెంట్ తీసుకొని తప్పకుండా మీ సమస్యను విన్నవించే ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చినారు. ఈ ధర్నాకు విచ్చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ దృష్టికి పలు అంశాలను కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తీసుకపోవడం జరిగింది. తమ న్యాయమైన డిమాండ్ ను త్వరలో పరిష్కరిస్తే మా కుటుంబాలు ఆందోళన చెందకుండా ఉంటాయని, జీవో నెంబర్ 21 మాకు భయాందోళనకు గురి చేస్తుందని, కొంతమంది అధికారులు దాష్టకం మూలంగానే ఈ జీఓను తీసుకొచ్చారని మమ్మల్ని రెగ్యులరైజేషన్ చేసిన తర్వాతనే రిక్రూట్మెంట్ చేపట్టాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి గుర్తు చేసినారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం కేయూ కోఆర్డినేషన్ కమిటీ నేతలు డా.పి.కరుణాకర్ రావు, డా. శ్రీధర్ కుమార్ లొద్, డా. సాదు రాజేష్, డా. మాదాసి కనకయ్య, డా. బి సతీష్,డా. నిరంజన్, డా. ఆశీర్వాదం, డా. సంకినేని వెంకన్న, డా. బిక్షపతి, డా. ఫిరోజ్, డా. ఆరూరి సూర్యం ,డాక్టర్ గడ్డం కృష్ణ, డా. జూల సత్య,డా. సూర్యనారాయణ, డా. నాగయ్య,డా. చంద్రశేఖర్, డా. రఘు వర్ధన్ రెడ్డి,డా. కవిత, డా. శ్రీదేవి, డా. స్వప్న, డా. వీణ, డా.సునీత, డా. సుచరిత పాల్,డా.సుజాత, డా. శ్రీలత,డా.సంగీత్ కుమార్,డా. బ్లెస్సీ ప్రియాంక, డా. ఉషా, డా. కల్పన కిరణ్,వాణిశ్రీ,డా. స్వామి, డా. సదాశివ, తూర్పాటి వెంకటేశు, ఆర్ డి ప్రసాద్, డా. సత్యనారాయణ,డా. వందన, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జ్ఞానం అందరికీ అవసరం

**ప్రపంచ మేధావుల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒకరు**

**రాజ్యాంగం నియమాల హక్కులను విద్యార్థులు పఠనం చేయాలి**

**క్రమశిక్షణ గల విద్యకు ప్రతిరూపం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్**

**అంబేద్కర్ జయంతి సందర్భంగా క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహణ**

**కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎన్ రమణ**




**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్**

అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కాకతీయ యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ 2లో ఆధ్వర్యంలో సెమినార్,క్విజ్ కాంపిటీషన్స్ నిర్వహించామని కాకతీయ యూనివర్సిటీ కో ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆహ్వానితులైన కళాశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్. రమణ పాల్గొని ఎన్ఎస్ఎస్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అంబేద్కర్ సమాజానికి చేసిన అందించిన రాజ్యంగ ప్రాముఖ్యతను వివరిస్తూ. భారత రాజ్యాంగాన్ని ప్రపంచంలోనే అన్ని దేశాలు గౌరవిస్తాయని తెలిపారు. కృషి, పట్టుదలతో సామాన్య స్థాయి నుండి ప్రపంచం మేచ్చే పరిజ్ఞానవంతునిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఎదిగి నిరూపించిన విధానం భారత దేశంలోని యువతకు ఆదర్శమన్నారు. విద్యార్థులు చదువుకునే విద్యలో అంబేద్కర్ నేర్పిన క్రమశిక్షణను అలవర్చుకొని ఉన్నత స్థితిలోనికి ఎదగాలన్నారు. జ్ఞానమే గర్వపడే విధంగా అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని క్రమం తప్పకుండా అభ్యాసం చేసుకోవడంలో విద్యార్థిని విద్యార్థులు వెనుకాడొద్దన్నారు. పట్టుదలతో కష్టపడి సాధించుకున్న విద్యా ఫలితాలు కలకాలం అభివృద్ధి పథంలో నిలుపుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ డా డి. శైలజ, ఎం. సౌజన్య, అధ్యపకురాలులు, సిహెచ్ రాధిక. కె. సుమలత, టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ ఎన్ఎస్ఎస్ స్టూడెంట్ కో - ఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

# ఎఫ్‌డిపి బ్రౌజర్‌ను ఆవిష్కరించిన కేయూ వీసీ

**పాల్గొన్న రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, ప్రిన్సిపల్. ఆచార్య రమణ**



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ మహమ్మద్ ఆసిమ్ ఇక్బాల్ నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం బ్రౌచర్ ను కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ప్రతాపరెడ్డి, విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్ రమణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. మే 5 నుండి 16 వరకు ఆన్లైన్ పద్ధతిలో ఎఫ్డిపి కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు కోఆర్డినేటర్ డాక్టర్ ఆసిమ్ ఇక్బాల్ తెలిపారు. ఈ ఎఫ్ డిపి కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా ఎన్ఐటి నుండి డాక్టర్ ఏక్తా, కెయూ ఇంజనీరింగ్ కాలేజీ నుండి ఆసిమ్ నిర్వహించబోతున్నట్లు తెలిపారు. ఎమర్జింగ్ రీసెర్చ్ ట్రెండ్ సీన్ ఏఐ మిషన్ లెర్నింగ్ అండ్ సెమీ కాంట్రాక్టర్ టెక్నాలజీ అనే అంశంపై ఎఫ్ డిపి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమానికి కావలసిన నిధులను ఈ అండ్ ఐసిటి అకాడమీతోపాటు ఎన్ఐటి వరంగల్ సహకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య నాగరాజు ,ఈసీఈ విభాగం బివోఎస్ డాక్టర్ వి మహేందర్, కే రాజేష్ రెడ్డి, పి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పూలే జయంతి సందర్భంగా నివాళులు

**అంబర్‌పేట విగ్రహం వద్ద సిఎం తదితరుల పుష్పాంజలి**

**హైదరాబాద్,ఏప్రిల్11(జై భీమ్ న్యూస్):**

మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. సిఎం రేవంత్ సహా మంత్రులు తదితరులు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అంబర్ పేటలో ఆ మహనీయుడి విగ్రహానికి పూలమాల వేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీలు వీహెచ్, అంజన్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, నియోజకవర్గ ఇంచార్జ్ రోహిన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# సంపాదకీయం

## లబ్ధిపొందే ట్రంప్ ఎత్తుగడ!

డోనాల్డ్ ట్రంప్‌కు తత్వం తలకెక్కుతోందా! ప్రపంచ దేశాలతో రాజీకి వస్తున్నాడా!! మూడు నెలల పాటు తాను ప్రకటించిన పన్నుల యుద్ధాన్ని వాయిదా వేస్తున్నట్లు చేసిన ప్రకటన దేనికి సూచిక గతంలో మాదిరి ఈసారి కూడా చైనా మీద ఏదో ఒక సాకుతో వాయిదా లేదా సుంకాల తగ్గింపు చర్యలకు పాల్పడే అవకాశాలు లేకపోలేదు. ప్రపంచ మార్కెట్ల మీద చైనా ఎలాంటి గౌరవం ప్రదర్శించని కారణంగా 125 శాతం విధిస్తున్నట్లు, దాని మీద ఎలాంటి సంప్రదింపులు ఉండవని ట్రంప్ చెప్పటం మేకపోతు గాంభీర్యం తప్ప మరొకటి కాదు. యావత్ ప్రపంచం మీద పన్ను పోరు ప్రకటించిన అతగాడి నిర్వాకం కారణంగా స్టాక్‌మార్కెట్లు పతనమయ్యాయన్నది తెలిసిందే. మూడు నెలల వాయిదా గురించి కొద్ది రోజుల క్రితమే సామాజిక మాధ్యమంలో వచ్చిన వార్తలను ట్రంప్ యంత్రాంగం తోసి పుచ్చింది. మూడు నెలల వాయిదా ప్రకటనతో ప్రపంచ వ్యాపితంగా స్టాక్‌మార్కెట్లు కోలుకున్నాయి. చిత్రం ఏమిటంటే చైనా మీద విధించిన 125 శాతంపై వెనక్కు తగ్గేది లేదన్న తరువాత కూడా చైనా స్టాక్ మార్కెట్లు మిగతా వాటితో పాటు గురువారం నాడు పెరిగాయి. ఈ పూర్వరంగంలో చైనా మీద ప్రతి సుంకాలు ఎందుకు ప్రభావం చూపలేదు? పర్యవసానాలు ఏమిటి? అసలు ట్రంప్ ఎందుకు వెనక్కు తగ్గాడనే చర్చ, విశ్లేషణలు ప్రారంభమయ్యాయి. మూడు నెలల వాయిదాకు దోహదం చేసిన అంశాలేమిటి? తమ మంత్రిత్వశాఖలు, వాణిజ్య ప్రతినిధితో 75 దేశాలు సంప్రదింపులు జరిపినట్లు ట్రంప్ చెప్పుకున్నాడు. రిపబ్లికన్ పార్టీ ప్రజాప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ మనకు ఫోన్లు చేస్తున్న దేశాల వారు ప్లీజ్ ప్లీజ్ సర్ ఒప్పందం చేసుకోండి, నేను ఏదైనా చేస్తాను అని చెబుతున్నారన్నాడు. అబద్ధాలు, గొప్పలు చెప్పటంలో ఆరితేరిన ట్రంప్ గురించి తెలిసినప్పటికీ... చైనా మాత్రం తగ్గేదేలే అని చెప్పింది. మిత్ర పక్షంగా ఉన్న ఐరోపా సమాఖ్య 23 బిలియన్ డాలర్ల మేరకు అమెరికా వస్తువుల మీద పన్ను విధించనున్నట్లు ప్రకటించింది, కెనడా కూడా అదే బాటలో ఉంది. మనం అటూ ఇటూ ఏదీ చెప్పకుండా గోడమీద పిల్లి వాటాన్ని ప్రదర్శిస్తున్నాం. ఎక్కువ పన్నులు విధించిన దేశాల నుంచి సరకులను మనదేశానికి దిగుమతి చేసుకొని వాటిని తిరిగి ఎగుమతి చేయవద్దని మన వాణిజ్య మంత్రి పియూష్ గోయల్ మన ఎగుమతిదార్లను హెచ్చరించారు. పిటిఐ వార్త మేరకు చైనా, ఇతర ఆసియన్ దేశాల సరకులను మన దేశం నుంచి ఎగుమతి చేయవద్దని చెప్పారట. అలా జరుగుతోందని గతంలో ఎన్నడూ మన ప్రభుత్వం చెప్పలేదు. ఇప్పుడు అలా మాట్లాడారంటే ఎవరి మెప్పు పొందేందుకో అర్థం చేసుకోవచ్చు. ఇక్కడ మరో సందేహం కూడా తలెత్తుతోంది. గతంలో అలా చేసి ఉంటే అసలు నిజంగా మన ఎగుమతులు పెంచామని బిజెపి పాలకులు కొట్టుకుంటున్న డబ్బా మీదనే అనుమానం వస్తోంది. అసలు పన్నుల వాయిదా నిర్ణయానికి దారితీసిందేమిటి? మొదటి కారణంగా చెప్పుకోవాలంటే ఏప్రిల్ ఐదున 150 సంస్థల పిలుపు మేరకు 20 లక్షల మంది జనం నిరసన ప్రదర్శనలు చేశారు. వెనక్కు తగ్గకపోతే మరింత పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. తొలుత మద్దతు ప్రకటించిన ద్రవ్య పెట్టుబడిదారులు, ఇతరులు కూడా పర్యవసానాలను చూసి వైఖరి మార్చు కుంటున్నారు. ఒక్కరంటే ఒక్క ఆర్థికవేత్త కూడా సానుకూలంగా మాట్లాడిన ఉదంతం లేదు. ట్రంప్ అధికారానికి వచ్చిన తరువాత భారీగా పెరుగుతుందని ఆశించిన ఎలన్ మస్క్ సంపద ఇప్పటి వరకు 135 బిలియన్ డాలర్లు హరించుకుపోయింది. చైనా సహా ఎవరి మీదా పన్నులు వేయవద్దని, పునరాలోచించాలని ట్రంప్‌ను మస్క్ గట్టిగా కోరినట్లు వాషింగ్టన్ పోస్టు పత్రిక రాసింది. చైనా వెనక్కు తగ్గకపోగా ఐరోపా సమాఖ్య కూడా ప్రతిఘటనకు పిలుపు ఇచ్చింది. పన్నుల విధింపులో కీలక పాత్ర పోషించిన సలహాదారు పీటర్ నవారో, మరో కీలక సలహాదారు ఎలాన్ మస్క్ వీధులకెక్కి విమర్శించుకుంటున్నారు. ఈ పరిణామాలతో గోడ మీద పిల్లులు కూడా వ్యతిరేక శిబిరంలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. స్వదేశంలో పెట్టుబడులు పెట్టి వస్తూత్పత్తి చేయాలన్న పిలుపుకు పెద్ద స్పందన కనిపించటం లేదు. మూడు నెలల కాలంలో లొంగుబాటును ప్రదర్శించే దేశాల మీద కొన్ని ఒప్పందాలను రుద్ది లబ్ధి పొందే ఎత్తుగడ కూడా దీని వెనుక ఉండవచ్చు. ఈ వ్యవహారం కూడా త్వరలోనే బట్టబయలు కానుంది, ఎవరు ఎలా స్పందిస్తారో తెలియదు. ఒకడుగు వెనక్కు వేసిన ట్రంప్‌ను దారికి తేవాలంటే అమెరికన్లు మరింతగా వీధుల్లోకి రావాలి. బాధిత దేశాలన్నీ సమైక్యం కావాల్సిన అవసరం ఉంది. పోరాడే వారే కాదు, జయచంద్రులు కూడా ఉన్నారు. ద్రోహానికి పాల్పడిన జయచంద్రను ఉపయోగించుకున్న వారే చివరికి హతమార్చారన్న కథ పునరావృతం అవుతుందా? చూద్దాం!

## ఉత్తరప్రదేశ్, బీహార్‌లో కురిసిన భారీ వర్షాలకు 40 మందికిపైగా మృతి


లక్నో : గురువారం ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలలో కురిసిన భారీ వర్షాల వల్ల 40 మందికి పైగా మృతి చెందారు. ఉత్తరప్రదేశ్‌లో గురువారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. రాష్ట్రవ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల వల్ల కనీసం 22 మంది అయినా మృతి చెందారు. ఇక ఈ వర్షాల దెబ్బకు 15 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 45 జంతువులు చనిపోయినట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రకటన పేర్కొంది. ఈ సందర్భంగా మృతులకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు. ఈ మేరకు యోగి ఆదిత్యనాథ్ ఎక్స్ పోస్టులో వెల్లడించారు. కాగా, శుక్రవారం కూడా ఉత్తరప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీంతో ప్రాంతీయ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. లక్నో, వారణాసి, అయోధ్య, చందౌలీ, బారాబంకి, శ్రావస్తి, బలరామ్‌పూర్, మహారాజ్‌గంజ్, సిద్ధార్థ నగర్, ఖుషీనగర్, గోండా, బస్తీ, గోరఖ్‌పూర్, డియోరియా, ఉన్నావ్, ప్రతాప్‌గఢ్, అమేథి, సుల్తాన్‌పూర్, జౌన్‌పూర్, అంబేద్కర్ నగర్, సన్బీర్ నగర్, సుల్తాన్‌పూర్, ఎస్.ఝూజీపూర్ వంటి జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనావేసింది. బీహార్‌లో ఉరుములు, మెరుపుల వర్షం వల్ల 21 మంది మృతి చెందారు. ఒకరు పిడుగుపాటుకు గురై మృతి చెందారు. ఈ వర్షాల వల్ల ఇళ్లు కూలిపోయాయి. పశువులు మృతి చెందాయి. భారీగా పంట నష్టం జరిగింది. ఈ ఘటనలో మృతులకు బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు నాలుగు లక్షల రూపాయలు పరిహారాన్ని ప్రకటించారు.




# ఇంజినీర్లకు స్ఫూర్తి ప్రదాత

నేడు మన దేశం సుభిక్షంగా పంట, పొలాలతో... వరద ముంపులేని ప్రాంతాలతో తులతూగడానికి కారణం ఓ మహామనిషి కృషి. ఊళ్లకు ఊళ్లనే తన గర్భంలో కలిపేసుకునే ఉగ్ర గంగను ఆపిన మహా శక్తివంతు డాయన. ఏడుకొండల వాడా... ఎక్కడున్నావయ్యా.. అంటూ అలసిసొలసిన భక్తునికి వేంకటేశుని పాదాల చెంతకు వెళ్లే అతి తేలికైన దారిని చూపించిన మహామేధావి. ఆయనే సుప్రసిద్ధ ఇంజనీర్, పండితుడు, ప్రముఖ అధికారి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య. మూడు దశాబ్దాల క్రితం మోక్షగుండం నుంచి ఆయన కుటుంబీకులు మైసూరుకు వలస పోయినా, వారి జన్మస్థలి నామధేయ మైన మోక్షగుండం మాత్రం వారి వెన్నంటే వెళ్లి, మోక్షగుండం వారి ఇంటిపేరు అయింది. మోక్షగుండం గౌరవార్థం, ఆయన పుట్టిన రోజుని ఇంజనీర్ల దినోత్సవముగా జరుపుతారు. మోక్ష గుండం విశ్వేశ్వరయ్య (సెప్టెంబర్ 15, 1861 ౹ ఏప్రిల్ 12, 1962), గొప్ప ఇంజనీరు, పండితుడు, రాజనీతిజ్ఞుడు. 1912 నుండి 1919 వరకు మైసూర్ దివాన్ గా పనిచేశారు. 1955లో ఆయనకు భారతదేశపు అత్యున్నత పురస్కారమైన "భారతరత్న" లభించింది. ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటిష్ ప్రభుత్వం తరపున "ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్" బిరుదునిచ్చి సత్కరించాడు. విశ్వేశ్వరయ్య 1861, సెప్టెంబరు 15న బెంగుళూరు నగరానికి 60 మైళ్ళ దూరంలోగల చిక్క బళ్ళాపూర్ తాలూకా, ముద్దెనహళ్ళి అనే గ్రామంలో జన్మించాడు. అతను తల్లిదండ్రులు మోక్షగుండం శ్రీనివాస శాస్త్రి, వెంకట లక్ష్మమ్మ. వీరి పూర్వీకులు ఆంధ్ర ప్రదేశ్, ప్రకాశం జిల్లా లోని మోక్షగుండం గ్రామానికి చెందిన వారు. మూడు శతాబ్దాల కిందట వారు మైసూరు రాష్ట్రానికి వలస వెళ్ళినా తెలుగు మాట్లాడ గలిగే వారు. ఆయన తండ్రి సంస్కృత పండితుడు, హిందూ ధర్మశాస్త్ర పారంగతుడే కాక ఆయుర్వేద వైద్యుడు కూడా. 12 ఏళ్ల ప్రాయంలో తండ్రిని పోగొట్టుకుని, విశ్వేశ్వరయ్య, తన ప్రాథమిక విద్యను బెంగళూరులోని చిక్బల్లాపూర్‌లో పూర్తి చేశారు. 1881 సంవత్సరంలో మద్రాసు యూనివర్శిటీ నుంచి బీఏ పట్టా పొందారు. పూనేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తరువాత తన 23వ యేట బొంబాయి ప్రజా పనుల శాఖలో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరగా, అనంతరం భారత నీటి పారుదల కమిషను చేర వలసినదిగా ఆహ్వానం వచ్చింది. 1906-1907 మధ్య కాలంలో ఆయనను భారత ప్రభుత్వం యెమెన్ లోని ఆడెన్ కి పంపించి అక్కడి నీటి పారుదల వ్యవస్థనూ, మురికి కాలువల వ్యవస్థను రూపకల్పన చేయమని కోరగా, నిర్దేశించిన పథకం ప్రకారం అక్కడ మంచి ప్రాజెక్టు విజయ వంతంగా పూర్తి చేశారాయన. మైసూర్ చాంబర్ ఆఫ్ కామర్స్, 1917లో బెంగుళూరులో ప్రభుత్వ ఇంజనీరింగు కాలేజి, మైసూరు విశ్వవిద్యాలయం నెలకొల్పటంలో, తిరుమల తిరుపతి ఘాట్ రోడ్డు ఏర్పాటులో, హైదరాబాదులోని పత్తర్‌గట్టి నిర్మాణానికి డిజైన్లో ప్రధాన పాత్ర ఉంది. దేశంలోనే తొలిసారిగా 1903లో ఆటోమేటిక్ ఫ్లడ్ గేట్ల పద్ధతిని కనుగొన్నారు. ఈ సూత్రం విజయవంతం కావడంతో దేశంలో పలుచోట్ల ఇదే తరహా పద్ధతిని ప్రవేశ పెట్టారు. రిజర్వాయిర్‌లో భారీగా చేరే నీటిని నిలువ వుంచగలిగే సదుపాయంతో పాటు డ్యామ్‌కు ఎటువంటి హాని తల పెట్టకుండా చూడటంలో ఈ ఫ్లడ్ గేట్లు ఎంతగానో ఉపయోగ పడ్డాయి. 1908లో మూసి నదికి వరద రావడంతో హైదరాబాద్ నగరం ప్రమాదంలో చిక్కు కోగా హైదరాబాద్ ను వరద ముప్పు నుంచి రక్షించేందుకు అప్పటి నిజాం నవాబు, విశ్వేశ్వర్యను ఆహ్వానించి పరిష్కారం వెతకాలని కోరటంతో పటిష్టమైన నగర మురుగునీటి పారుదల పథకాన్ని రూపొందించారు. ఆ మూసీపై రిజర్వాయ ర్ నిర్మాణంలో హైదరాబాద్ నగరానికి వరద ప్రమాదం తప్పింది. విశాఖ పట్నం రేవును సముద్రపు కోత నుండి రక్షించే వ్యవస్థను రూపొందించడం లోనూ విశ్వేశ్వరయ్య పాత్ర ఉంది. ఆయన సలహా మేరకే గండిపేట్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలను నిర్మించారు. మూసీ నుంచి తరలివచ్చే వరదకు అక్కడే అడ్డుకట్ట పడింది. ఈ జలాశయాల్లో నిల్వచేసిన నీళ్లే హైదరాబాదీల దాహార్తిని తీరుస్తున్నాయి. 1911లో కంపేనియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్గా నియమితుడయ్యాడు. 1927-1955 వరకు టాటా స్టీల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా సేవలందించారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1955లో భారత దేశపు అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేశారు. లండన్ లోని ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్ గా బెంగుళూరు లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అతనుకు గౌరవ సభ్యత్వం, భారతదేశం లోని ఎనిమిది విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి. నిండు నూరేళ్లు జీవించిన విశ్వేశ్వరయ్య... 1962 ఏప్రిల్ 14న ఆయన తుదిశ్వాస విడిచారు. ఆయన పేరు మీద భారతదేశ మంతా ఎన్నో విద్యా సంస్థలున్నాయి. విశ్వేశ్వరయ్యకు విద్యారంగం, ఇంజనీరింగ్ తదితర రంగాలలో విశేషమైన గుర్తింపు లభించింది. ఆయన జన్మశతి సంవత్సరంలో బెంగుళూరులో విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, సాంకేతిక ప్రదర్శనశాల నెలకొల్ప బడింది. భారత దేశంలోనే అతిపెద్దదైన కృష్ణా నదిపై నిర్మించిన "కృష్ణరాజ సాగర్" నిర్మాణ సమయంలో ఛీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారు. దేశంలో చాలా డ్యామ్‌లు నిర్మించారు. ఆయన స్వస్థలంలో విశ్వేశ్వరయ్య మెమోరియల్ ట్రస్టు వారు ఒక స్మారక చిహ్నాన్ని నిర్మించారు. ఇందులో అతను సాధించిన పతకాలు, బిరుదులు, అతను వాడిన కళ్ళద్దాలు, కప్పులు, వెబ్ స్టర్ డిక్షనరీ, అతను విజిటింగు కార్డును ముద్రించే పరికరం లాంటి వస్తువులు ప్రదర్శనకు ఉంచారు. తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి జాతి గర్వించే ఎన్నో సాంకేతిక కట్టడాలు అందించిన సర్ విశ్వేశ్వరయ్య ప్రతి ఇంజనీర్‌కు స్ఫూర్తిదాత. ఆ స్ఫూర్తి తోనే శాస్త్ర సాంకేతిక, నిర్మాణ, రవాణా రంగాల్లో పురోభివృద్ధి సాధిస్తోంది. ఏడాదికి లక్షల మంది ఇంజనీర్లు తయారవు తున్నారు. ఆయా విభాగాల్లో శిక్షణ ఇవ్వడానికి పలు యూనివర్సిటీలు సేవలు అందిస్తున్నాయి. తల్లి దండ్రులు తమ పిల్లలు వైద్యుడు, ఇంజనీరు కావాలని ఆకాంక్షిస్తున్నారు. ఇంతటి ప్రాచుర్యం కలిగిన ఈ విద్య కోసం పోటీ పడి చదువు తున్నారు. ఇంజనీరింగ్ సీట్ల కోసం విద్యార్థులు అహో రాత్రులు కష్టపడు తున్నారు. ఇంజనీరింగ్ విద్య పూర్తికాక ముందే నేడు స్వ, విదేశీ కంపెనీల క్యాంపస్ ఎంపికల పేరుతో ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నారు. వేల నుంచి లక్షల వరకు వేతనాల చెల్లిస్తున్నారు. గతంలో ఎంతో ఆదరణ చూరగొన్న సివిల్ ఇంజనీరింగ్ ప్రభుత్వ రంగంలో అవినీతిలో కూరుకు పోయిందనే ఆరోపణలున్నాయి. ఇదే ప్రయివేటు సెక్టార్‌లో ప్రతిభలో కూడిన కాసుల గల గలల కొలమానంగా మారింది. ప్రభుత్వ ఆధీనంలో అభివృద్ధిలో భాగంగా వేసిన రోడ్లు, కట్టిన భవనాలు, నిర్మించిన చెరువులు, ప్రాజెక్టులు, వేసిన పైపులైన్లు కూలిపోవడం, తెగిపోవడం, పగిలిపోవడం గమనిస్తూనే ఉన్నాం. కారణాలు ఏమైనప్పటికీ నాణ్యతకు ప్రతిభ తోడు కాకపోవడమే అని నిపుణులు అంటున్నారు. నాణ్యతకు రాజకీయం, అవినీతి అడ్డుగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఇంజనీరింగ్ రంగ పితామహాలు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, సర్ ఆర్థర్ కాటన్‌ల వలే ప్రజల మదిలో చిరకాలం నిలిచి పోయేందుకు ప్రతీ ఇంజనీర్ కృషి చేయాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# వైభవం కొల్హాపూర్ రథోత్సవం



ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 23వ తేదీన మంగళవారం లక్ష్మీ దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు. ఈ సందర్భంగా వెండిరథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహాలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహాలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీనగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేకపోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాలనిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్‌లో మహాలక్ష్మిని, అతిబలేశ్వరస్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షించినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షించింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్‌లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్పకళా నైపుణ్యంతో నిర్మింపబడింది. 7 వ శతాబ్దం లోని ఈ దేవాలయాన్ని చాళుక్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్‌పూర్ అని కోల్‌గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని పిలిచేవారు. 'కొల్హా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వికులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్థమానమైందని తెలుస్తోంది. నాలుగు దిక్కులా ముఖద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహాలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధాకృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతుర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుంటుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. వెనుక సింహ వాహనము కనబడుతుంది. మూలవిరాట్ పడమటి ముఖంగా వుంటుంది. ఇక్కడ సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి బంగారు సొగసులు అందిస్తూ తాకే విధంగా ఈ ఆలయం నిర్మించబడింది. సంవత్సరానికి 2, 3 సార్లు...సూర్యాస్తమయం అయినపుడు సూర్యుని కిరణాలు ఈ కిటికీ గుండా ప్రతి సంవత్సరం 21 మార్చి, 21 సెప్టెంబరు లలో మూడు రోజులపాటు విగ్రహంపై పడతాయి. పడమటి దిక్కులోగల చిన్న కిటికీగుండా అమ్మవారి ముఖాన్ని తాకుతాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. గర్భగుడి గోడపై శ్రీచక్రం వుండటం ఇక్కడ ప్రత్యేకం... మొదట ఒక్క మహాలక్ష్మినే ప్రతిష్టించారు. తర్వాత 11వ శతాబ్దంలో గండరాదిత్య హయాంలో మరమ్మత్తులు, ప్రదక్షిణబాట, మహాకాళీ, మహాసరస్వతి ప్రతిష్ట జరిగాయి. మూలవిరాట్ కి మహాకాళికి మధ్య మహాలక్ష్మి యంత్రం స్థాపించ బడింది. దీనిపైన గాజుపలక వుండటంతో భక్తులు దర్శించుకోవటానికి వీలుగా వుంటుంది. మహారాష్ట్రీయులకు కొల్హాపూర్ మహాలక్ష్మి అత్యంత పవిత్ర యాత్రాస్థలం. వీరు అమ్మవారిని 'అంబాబాయి' అని పిలుస్తారు. అమ్మవారికి రోజూ అయిదు సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం అయిదు గంటలకు శ్రీ మహా లక్ష్మీ దేవికి సుప్రభాత సేవ చేస్తారు. కాకడ హారతి ఇస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు షోడశోపచార పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలలో పూజ, శేజ్ హారతి జరుపుతారు. అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమితో పాటుగా నవరాత్రులపుడు అమ్మవారికి వేడుకలు జరుపుతారు. ప్రతి శుక్రవారం సాయంత్రాలలో, పౌర్ణమి నాడు, అమ్మవారిని ఆలయం వెలుపల ఊరేగిస్తారు.


## గంజాయితో పట్టుబడిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసిన హన్మకొండ పోలీసులు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

హన్మకొండ పోలీస్ వారు హనుమాన్ టెంపుల్ పెగడపల్లి డబ్బాల వద్ద పెట్రోలింగ్ చేస్తూ ఉండగా ముగ్గురు యువకులు దేవునూరి సంజయ్(19) తండ్రి రామ్ మోహన్ హనుమాన్ నగర్ హనుమకొండ, యెంజాల శివ రామ్ (19) తండ్రి సదానందం సగర కాలనీ, హన్మకొండ, తుల మనోజ్ కుమార్(22) తండ్రి కుమారస్వామి కొత్తూరు జెండా హన్మకొండలు బైక్ పై అనుమానస్పదంగా ఉండగా ఎస్ఐ, కె. కిశోర్ వారి సిబ్బంది వారిని పట్టుకొని వారి వద్ద ఉన్న ప్లాస్టిక్ యూరియా సంచి ఓపెన్ చేసి చూడగా అందులో ఒక కవర్ లో ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని వారి ముగ్గురిని విచారించగా దేవునూరి సంజయ్ గంజాయి గురించి ఎంజాల శివరాం ను అడగగా శివరాం స్నేహితుడైన అఖిల్, గుర్రంపేట గ్రామం, వెంకటాపురం మండలం, ములుగు జిల్లా వాసి వద్ద దొరుకుతుందని తన ఫోన్ నంబర్ ఇవ్వగా, అతనికి ఫోన్ చేసి 3 కిలోల గంజాయి కావాలని అడగగా ఆ అఖిల్ అనే వ్యక్తి భూపాలపల్లి వద్దకి వస్తే ఇస్తాను అనగా అతడు చ్చిపిన వియడంగా నా మరో స్నేహితుడు భాగ్యరాజ్ తన స్కూటీ బండిపై ఇద్దరం భూపాలపల్లి కి వెళ్ళి అక్కడ అఖిల్ వద్ద 3 కిలోల గంజాయి కవర్ ఇవ్వగా వారికి డబ్బులు చెల్లించి ఇట్టి గంజాయి ఉన్న కవర్ ని తీసుకుని స్కూటీ డిక్కిలో పెట్టుకుని తిరిగి హన్మకొండకు వచ్చినాము. గంజాయి త్రాగే అలవాటు ఉన్న అతనికి వరుసకు తమ్ముడైన శివరాంకు అమ్మినాడు. ఇలా చాలా మంది గంజాయి త్రాగేవారికి అమ్మగా మిగిలిన గంజాయిని తీసుకుని ఈ రోజు ఉదయం 1130 గంటలకు సంజయ్, శివరాం, మనోజ్ కుమార్ (గంజాయి త్రాగే వ్యక్తి) ఈ ముగ్గురు హనుమాన్ టెంపుల్, దబ్బల వద్దకు బజాజ్ పల్సర్ బైక్ పై రాగా పోలీస్ వారిని చూసి పరిపోవుటకు ప్రయత్నిస్తుండగా పోలీస్ వారు వారి ముగ్గుర్ని పరిపోతుండగా పట్టుకున్నారు. వీరు మరికొందరి కి ఇట్టి గంజాయిని తాగటానికి అమ్మి మిగితా గంజాయిని అమ్ముటకు మరియు తాగుటకు హన్మకొండ లోని హనుమాన్ టెంపుల్ వద్దకు రాగా పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించగా వీరిని పోలీస్ లు పట్టుకున్నారు. నేరం ఒప్పుకోలు, స్వాదినపంచనమ చేసి వీరిని పోలీస్ స్టేషన్ కు తీసుక వచ్చి పిర్యాదు ఇవ్వగా ఎస్ఐ కె. అశోక్ కుమార్ కేసు నమోదు చేసి, అట్టి వ్యక్తుల వద్ద ఉన్న గంజాయిని తీసుకొని ఆ ముగ్గురు వ్యక్తులను ఈ రోజు అరెస్టు చేసి రిమాండ్ పై కోర్టులో హాజరు పరుస్తున్నారని చెప్పారు.

## కాంట్రాక్ట్ అధ్యాపకులతో వీసీ రిజిస్ట్రార్ సమావేశం




**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ లోని వీసీ కాన్ఫరెన్స్ హాల్లో రెగ్యులరైసేషన్ ఉద్యమం చేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులతో వీసీ, రిజిస్టార్ ఆధ్వర్యంలో ఒక మీటింగ్ జరిగింది. సదరు మీటింగ్ లో వివిధ విభాగాలకు సంబంధించిన కాంట్రాక్ట్ అధ్యాపకులు వారి వారి సమస్యలను విన్నవించారు. కాంట్రాక్టు అధ్యాపకులు వాళ్ల పైన జరుగుతున్న శ్రమ దోపిడిని వివరించారు. వారి వేదనాభరీతమైన మాటలు గమనిస్తే....మేము రిక్రూట్మెంట్కు వ్యతిరేకులం కాదు. చాలీచాలని జీతాలకు మేము ఇక్కడ కాంట్రాక్టు అధ్యాపకులుగా పని చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి ఉద్యోగం భాద్యతలు నిర్వర్తిస్తూ ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దాము. మా సమస్యలు పరిష్కారం చేసినాకనే ఏమైనా చేయండి. అందరికీ ఏదో ఒక న్యాయం చేసి మీరు ఎన్ని రిక్రూట్మెంట్లైనా వేసుకోండి. ఈ యూనివర్సిటీ అభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించింది కాంట్రాక్ట్ అధ్యాపకులే. అందువల్ల ఉద్యోగ భద్రత కల్పించండి. మేము ఆత్మగౌరవ పోరాటం చేస్తున్నాము. మాకు ఏ న్యాయం జరగలేదని తెలిసినాడు మేము ఏది చేసుకోవడానికి అయినా సంసిద్ధంగా ఉన్నాము. అన్ని అర్హతలు మాకు ఉన్నాయి కాబట్టే మేము ఈ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా చేరియున్నాము. ఇవన్నీ సమస్యలు విన్న యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కే. ప్రతాప్ రెడ్డీ కాంట్రాక్ట్ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ మీ సమస్యను గురించి ప్రభుత్వం ఆలోచిస్తుంది. మీరు కోరుకున్న విధంగా సమస్య పరిష్కారం అయితే దానికి మొదటగా సంతోషించేది నేనే అని భావిస్తున్నా.. మీరు ఎలాంటి భావోవేద్గానికి లోను కాకండి. మీ సమస్య పరిష్కారం అవుతుంది అనే ఆలోచనలోనే ఉండండి. ఈ విషయంలో నిర్ణయం నేను చెప్పడానికి లేదు. ప్రభుత్వం మీ విషయంలో సరైన నిర్ణయం తీసుకుంటుంది అని నేను భావిస్తున్నాను.

## 2వేల కోట్ల ఆస్తిపన్ను వసూళ్లు

హైదరాబాద్ : గడచిన ఆర్థిక సంవత్సరంలో జిహెచ్ఎంసిలో 2వేలకోట్లు పన్ను వసూళ్లు జరిగాయని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3వేల కోట్లు లక్ష్యంగా నిర్దేశిరచుకున్నామని కమిషనర్ తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజలు చెల్లించే ఆస్తి పన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. అభివృద్ధి పనుల కోసమే ఆ ఆదాయాన్ని ఖర్చు చేస్తామని చెప్పారు. గడిచిన ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో గ్రేటర్లో రూ.2వేల కోట్లకుపైగా ఆస్తి పన్ను వసూలు కావడం పట్ల హర్షం వ్యక్తం చేసిన కమిషనర్.. ఆస్తి పన్ను విభాగంలోని అధికారులు, సిబ్బందిని సత్కరించారు. బంజారాహిల్స్లోని బంజారా భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ, ట్యాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లను అభినందిస్తూ ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఆస్తి పన్ను చెల్లించిన నగర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# కొత్త నియామకాలకు...కొండన్ని అడ్డంకులు

**పాత నియామకాల్లో నాణ్యత లోపాలను సవరించేదన్నడు**
**భారత రాష్ట్రపతి వద్ద పెండింగ్లో ఉన్న పాత రిక్రూట్మెంట్ బోర్డ్ నియామక ప్రక్రియ**
**ఆయా విశ్వవిద్యాలయాల్లో రెగ్యులర్ అధ్యాపకులపై కోర్టు కేసులు ఉన్నాక రోస్టర్ ఎలా పాటిస్తారు**
**ఉన్నత విద్యా మండలి అధికారులను అభినందించాలి**
**జీవో నెంబర్ 21 అన్ని విశ్వవిద్యాలయాల్లోని 100 రోస్టర్ పాయింట్ ను అనుసరించగలదా!?**
**ప్రస్తుత నియామకాల్లో చేర్చబోయే ఈడబ్ల్యుఎస్ ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఎలా పొందుపరుస్తారు**
**జీవో నెంబర్ 21 మార్గదర్శకాలు జీవో నెంబర్ 15కు అనుకూలమా వ్యరేకమా.!?**
**ఆయా విశ్వవిద్యాలయాలలో రద్దయిన పాత నియామకాల పరిస్థితి ఏంది**
**డాక్టర్ బరిగెల శివ**

**జైభీమ్న్యూస్, హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12 విశ్వవిద్యాలయాలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రెగ్యులర్ అధ్యాపకుల నియమకానికి శ్రీకారం చుట్టి రాష్ట్ర ఉన్నత విద్య కార్యాలయం జీవో నెంబర్ 21 ద్వారా అన్ని విశ్వవిద్యాలయాలకు మార్గదర్శకాలను జారీ చేయడం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను బలోపేతం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు వచ్చిందని డాక్టర్ బరిగెల శివ మనస్ఫూర్తిగా అభినందించారు. గత 10 సంవత్సరాలుగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో ఒక్క రెగ్యులర్ నియామకం చేపట్టకపోవడం విద్యా ప్రమాణాల అభివృద్ధికి చేదు అనుభవంగా మిగిలిపోయిందన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాక ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలతో పాటు అన్ని విశ్వవిద్యాలయాలోని ఉన్నత విద్యను బలోపేతం చేయాలని ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని ముందస్తుగానే చెప్పిన రీతిగా ప్రస్తుతం జరగబోయే రెగ్యులర్ అధ్యాపకుల నియామకం విద్యా ప్రమాణాలను పెంచే విధంగా ఉన్నత విద్య విశ్వాసాన్ని బలపరిచిందన్నారు. ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు దీటుగా ఉన్నత విద్యను అభివృద్ధి చేసే క్రమంలో ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ విశ్వవిద్యాలయాన్ని అత్యంత ఆధునిక పద్ధతిలో ముందుకు తీసుకురావడం తెలంగాణ యావత్ ప్రభుత్వ విద్యా ప్రమాణాలను పతాక స్థాయికి చేర్చే విధంగా ఉన్నాయన్నారు.

**కొలువులు.....కొర్రీలు....**

గత బిఆర్ఎస్ ప్రభుత్వం విశ్వవిద్యాలయాల నియామక ప్రక్రియకు కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియమించి తద్వారా అన్ని విశ్వవిద్యాలయాల్లో అధ్యాపక నియామక ప్రక్రియను చేపట్టాలని క్యాబినెట్లో ఆమోదం తెలిపి తదుపరి గవర్నర్ ఆమోదంతో ప్రస్తుతం భారత రాష్ట్రపతి వద్ద అట్టి నియామక ప్రక్రియ బోర్డు అనుమతి పెండింగ్లో ఉండగా ప్రస్తుత ప్రభుత్వం జీవో నెంబర్ 21 ద్వారా 12 విశ్వవిద్యాలయాలకు వ్యక్తిగతంగా మార్గదర్శకాలను జారీ చేయడం నియామక ప్రక్రియకు కొరకరాని కొయ్యగా మారనుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం పాత కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియామక ప్రక్రియను రద్దు పరచకుండా కొత్త పద్ధతిలో నియామకాలను చేపట్టదలిచినచో కోర్టు కేసులకు అవకాశం ఇచ్చినవాళ్లు అవుతారన్నారు. జీవో నెంబర్ 21 మార్గదర్శకాల్లో ప్రధానమైనవి వెయిటేజ్ ,టీచింగ్ స్కిల్స్ ,ఇంటర్వ్యూ ప్రక్రియలు యూజిసి నియమాలు జీవో నెంబర్ 15కు అనుకూలమా వ్యతిరేకమా మార్గదర్శకలో స్పష్టత లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించబోయే నియామక ప్రక్రియలో ఈడబ్ల్యుఎస్ కోట, ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ కోటాను చేర్చబోతుండగా రోస్టర్ విధానంలో జరగబోయే మార్పుల విధానం ఆయా విశ్వవిద్యాలయాలు ఏ విధమైన పద్ధతిలో తీసుకోవాలో స్పష్టత లోపించిందన్నారు. ఖాళీల భర్తీల కోసం 12 విశ్వవిద్యాలయాలకు 1061 పోస్టులను నియమించుటకు ప్రభుత్వం ఆర్డర్స్ మంజూరు చేయగా. ప్రస్తుతం ప్రభుత్వ ఉన్నత విద్య కార్యదర్శి కార్యాలయం విడుదల చేసిన మార్గదర్శకాల్లో వెయిటేజ్ మార్క్స్, టీచింగ్ స్కిల్స్ మార్క్స్, ఇంటర్వ్యూ మార్క్స్ యూజీసీ నిబంధనలకు అనుకూలమా... వ్యతిరేకమా... రెగ్యులర్ నియామకాల్లో అనుసరిస్తున్న మార్గదర్శకాలను ఈ విధంగా సిద్ధపరచాలో స్పష్టంగా తెలుపలేకపోయారన్నారు. బ్యాక్లాగ్ పోస్టుల పరిస్థితి ఏందంటూ స్పష్టత రావాలన్నారు. స్వీయ విశ్వవిద్యాలయాలు పాటించబోతున్న ప్రభుత్వ మార్గదర్శకాలు గతంలో ఎన్నడు లేని విధంగా ఆయా యూనివర్సిటీ వెబ్సైట్లో పొందుపరచాలని తద్వారా ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా న్యాయబద్ధంగా నియమకాలను చేపట్టే ఆస్కారం ఉంటుందన్నప్పుడు అన్ని విశ్వవిద్యాలయాలు ప్రభుత్వం విధించిన మార్గదర్శకాలను ఎంత మేరకు పాటిస్తాయో చూడాలన్నారు.

**ప్రధాన సమస్య రోస్టరే..**

ప్రభుత్వం చేపడుతున్న రెగ్యులర్ అధ్యాపకుల నియామకాల్లో అన్నిటికన్న ప్రధానమైనది రోస్టర్ విధానమని చెప్పుకొచ్చారు. మహాత్మా గాంధీ, తెలంగాణ ,కాకతీయ విశ్వవిద్యాలయాలలో కోర్టు కేసులు ఎక్కువగా ఉన్నాయన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొన్ని పాత నియామకాలు రద్దు చేయబడినప్పటికిని ఆయా నియామకాల్లోని అధ్యాపకులు నేటికీ కొనసాగుతున్నారన్నారు. వారందరి రోస్టర్ ను భర్తీ చేయాలంటే విశ్వవిద్యాలయ అధికారులు వారిని తొలగించే సాహసాన్ని ప్రదర్శిస్తారా తోక ముడుచుకొని కూర్చుంటారా వేచి చూడాలన్నారు. రద్దయిన నియమకాలను తొలగించకపోతే రోస్టర్ విధానం ఎలా సిద్ధపరుస్తారన్నారు. కొన్ని విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల భవితత్వం ప్రభుత్వంపై ఆధారపడి ఉండగా అట్టి సమస్య పరిష్కారం అయ్యేవరకు రోస్టర్ విధానం ఆగిపోవాల్సి ఉంటుందన్నారు. అన్ని విశ్వవిద్యాలయాలలో డిపార్ట్మెంట్స్ నిర్ణయం లేకుండా వీసీ రిజిస్ట్రర్లచే నేరుగా నియమించబడ్డ కాంట్రాక్ట్ అధ్యాపకుల రోస్టర్ ను ప్రస్తుతం చేపట్టబోయే నియామక ప్రక్రియలో ఖాళీగా చూపించినట్లయితే ప్రస్తుతం పనిచేస్తున్న ఆయా కాంట్రాక్ట్ అధ్యాపకుల భవిష్యత్తు ఏందని వాళ్ల పరిస్థితి మధ్యస్థంలో అభ్యంతరంగా మరనుందన్నారు. కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ నియామకం అన్ని విశ్వవిద్యాలయాల రోస్టర్ విధానాన్ని ప్రభుత్వం నిర్ణయం చేసే విధంగా ఉంటుండగా. ప్రస్తుతం ప్రభుత్వం కొనసాగిస్తున్న జీవో నెంబర్ 21 కొత్త మార్గదర్శకాలు 12 విశ్వవిద్యాలయాలు వ్యక్తిగతంగా ఆయా యూనివర్సిటీలే రోస్టర్ విధానాలను సిద్ధపరచుకోవాల్సి ఉంటుండగా. కోర్టు కేసులు, రద్దయిన నియామకాలు, ప్రభుత్వం దగ్గర పెండింగ్లో ఉన్న సమస్యలు, కాంట్రాక్ట్ అధ్యాపకుల రోస్టర్ అవలంబన వీటన్నిటిని ఒక్కొక్క విశ్వవిద్యాలయం ఏరీతిగా అధిగమిస్తుందో చూడాలన్నారు. రోస్టర్ మార్గాలను అనుసరిస్తూ టీచింగ్ విభాగంలో కాంట్రాక్టు , పార్ట్ టైం, అధ్యాపకులు సంవత్సరాల తరబడి పనిచేస్తునోళ్ళ రోస్టర్ ను ,అనుభవాన్ని పరిగణలోకి తీసుకుంటారా వేచి చూడాలన్నారు. మార్గదర్శకాలను పాలకమండలి సమావేశాలలో అనుమతులు తీసుకోమని సూచించినప్పుడు అట్టి మార్గదర్శకాలు 15వ జీవోకు విరుద్ధమైతే పరిస్థితి ఏందన్నారు. రోస్టర్ కలిగిన ప్రభుత్వ కాంట్రాక్ట్ ,పార్ట్ టైం అధ్యాపకుల టీచింగ్ స్కిల్స్ అనుభవానికి ప్రాధాన్యతను ఇస్తారా ఇవ్వరా ఆయా విశ్వవిద్యాలయాలు తీసుకోబోయే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుందన్నారు. మొత్తంగా ప్రతి విశ్వవిద్యాలయానికి తలనొప్పంత రోస్టరే నని దాన్ని అధిగమిస్తేనే అన్ని విశ్వవిద్యాలయాల నియామకాలు సక్రమంగా జరుగుతాయని లేదంటే తలనొప్పిగా మారి కోర్టు కేసులు తప్పవని పేర్కొన్నారు. 10 సంవత్సరాల తర్వాత జరగబోయే రెగ్యులర్ అధ్యాపకుల నియమాకాన్ని రద్దు పరచాలని అన్ని విశ్వవిద్యాలయాల్లోని 1257 మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు న్యాయపోరాటం చేస్తూ, ధర్నాలు నిర్వహిస్తుండడం ప్రత్యేకతను సంతరించుకుంటుండగా రాష్ట్ర ప్రభుత్వం వారికి ఏ రకమైన మేలు చేస్తుందో నియామక ముందే స్పష్టత రావాలన్నారు. మొత్తంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రైవేట్ విశ్వవిద్యాలయాలకు చెంపపెట్టుగా ఉంటూ ప్రభుత్వ విశ్వవిద్యాలయాల బలోపేతానికి తోడ్పడాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిసున్నానన్నారు.

## మహిళను వేధింపుల కేసులో అడ్డంగా బుక్కైన జైలర్ సుబ్బారెడ్డి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

అనంతపురం జైలర్ సుబ్బారెడ్డి తనకు న్యూడ్ కాల్స్ చేసి వేధిస్తున్నారని ఆరోపిస్తూ ఒక వివాహిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళ ఫిర్యాదు మేరకు విశాఖపట్టణం సైబర్ క్రైమ్ పోలీసులు గత నెల 22వ తేదీనే కేసు నమోదు చేసి దర్యాప్తు మొదలుపెట్టారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. విశాఖ పట్టణానికి చెందిన ఒక మహిళను అనంతపురం జైలర్ సుబ్బారెడ్డి, వేధిస్తున్నట్లుగా విశాఖ సైబర్ క్రైమ్ సెల్ పోలీసులకు గత నెలలోనే ఫిర్యాదు అందింది. ఈ దర్యాప్తులో భాగంగా బాధితురాలు ఇచ్చిన ఆధారాలను పరిశీలించిన విశాఖ పోలీసులు ఆ వేధింపులు నిజమేనని నిర్ధారించుకున్నారు. విశాఖలో విచాణకు హాజరు కావాల్సిందిగా ఇప్పటికే మూన్నాలుగు సార్లు విశాఖ పోలీసులు అనంతపురం జైలర్ సుబ్బారెడ్డికి నోటీసులు జారీచేశారు. అయితే, ఆ నోటీసులకు జైలర్ సుబ్బా రెడ్డి స్పందించకపోవడంతో ఆయన్ను వెతుక్కుంటూ విశాఖ నుండి ఒక పోలీసుల బృందం అనంతపురం చేరుకుంది. కానీ అప్పటికే జైలర్ సుబ్బారెడ్డి తప్పించుకుని పారిపోయారు. అప్పటి నుండి ఆయన ఆచూకీ లేకపోవడంతో విశాఖ పోలీసు కమిషనర్ శంఖబ్రత బగ్చీ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఒక లేఖ రాశారు. మహిళపై వేధింపుల కేసు విచారణలో అనంతపురం జైలర్ తమకు సహకరించడం లేదని సీపీ బగ్చీ తన లేఖలో పేర్కొన్నారు. పోలీసు శాఖలోనే విధులు నిర్వర్తిస్తున్న సుబ్బారెడ్డి వ్యవహారం గురించి, ఆయన తప్పించుకు తిరుగుతున్న తీరు గురించి ఆ లేఖ ద్వారా డీజీపీ దృష్టికి తీసుకెళ్లారు. తాజాగా అందుతోన్న సమాచారం ఏంటంటే, యాంటిసిపేటరీ బెయిల్ తీసుకున్న సుబ్బారెడ్డి ఏప్రిల్ 9న విశాఖ పోలీసుల ఎదుట లొంగిపోయారు. అయితే, యాంటిసిపేటరీ బెయిల్తో తమ ముందుకు వచ్చిన సుబ్బారెడ్డికి 41ఏ సిఆర్పిసి కింద నోటీసులు ఇవ్వడం జరిగిందని వైజాగ్ సీపీ శంఖ బ్రత బగ్చీ తెలిపారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ జరుగు తోందని బగ్చీ మీడియాకు చెప్పారు.



## జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్

**జాబ్ మేళాకి 23,238 మంది నిరుద్యోగులు హాజరు**
**5,631 మందికి వెంటనే నియామక పత్రాలు అందజేత**
**18 వేల రిజిస్టర్ చేసుకున్నారు... 9046 మంది నిరుద్యోగులు ఫైనల్ రౌండ్ కి సెలెక్ట్**
**ఈ ప్రోగ్రామ్ సక్సెస్ కోసం ప్రయత్నం చేసిన అందరికీ ధన్యవాదములు తెలిపిన మంత్రి సురేఖ**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ తూర్పు నియోజకవర్గం పరిధిలోని ఎంకే నాయుడు కన్వెన్షన్ హాల్లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా గ్రాండ్ సక్సెస్ గా ముగిసింది. ఈ జాబ్ మేళాకు ఊహించదానికంటే భారీ సంఖ్యలో అభ్యర్థులు హాజరైనారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకు నియామక పత్రాలను అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అందజేయడం జరిగింది. నిరుద్యోగ సమస్యను పారద్రోలడానికి ఇలాంటి జాబ్ మేళాలు ఎంతో గాను ఉపయోగపడతాయని మంత్రి కొండా సురేఖ తెలిపారు. ఈ సందర్భంగా నిరుద్యోగుల కళ్ళల్లో ఆనంద భాష్పాలతో కనిపించాయి. ఈ యొక్క జాబ్ మేళా కార్యక్రమంలో నిరుద్యోగ యువత కు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పగడ్బందీగా ఈ యొక్క జాబ్ మేళా సక్సెస్ కావడం జరిగింది. కాగా, ఈ జాబ్ మేళాలో మొత్తం 23,238 మంది నిరుద్యోగ యువత హాజరు కదా... 5,631 మందికి ఉద్యోగాలు లభించాయి. 18 వేల మంది రిజిస్టర్ చేసుకోగా... 9046 మంది ఉద్యోగ అభ్యర్థికి ఫైనల్ రౌండ్ కి షార్ట్ లిస్టు అయ్యారు. వీరికి మరొక పరీక్ష నిర్వహించి సెలెక్ట్ చేస్తారని ఆయా కంపెనీల నిర్వాహకులు తెలిపారు. అయితే, ఇంత సంఖ్యలో నిరుద్యోగ యువత హాజరై సంపూర్ణంగా వినియోగించుకోవడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ%శీ% విజయవంతం కావడంకి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ మంత్రి కృతజ్ఞతలు చెప్పారు.



# 2007 చట్టం అమలు ద్వారా వృద్ధులలో భరోసా కల్పించండి

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గోపాలపురం హనుమకొండ ప్రతినిధి వర్గం కలుసుకొని శాలువాతో సత్కరించి వినతి పత్రములను అందజేశారు. వినతి పత్రములపై సావధానంగా ఆలకించి సీనియర్ సిటిజన్స్ సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి పరిష్కారమునకు చట్టం అమలులో కృషి చేయగలరని హామీ ఇచ్చి ఉన్నారు. వినతి పత్రంలోని అంశములవారీగా 2007 తల్లిదండ్రులు వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం నియమావళి 2011 సమర్థవంతముగా అమలుకు కమిషనరేట్ పరిధిలోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లకు, వివిధ హోదాలో కల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించుట రెండవ అంశం కమిషనరేట్ లో వృద్ధుల విభాగమును ఏర్పాటు చేయుట మూడవ అంశం ప్రతి పోలీస్ స్టేషన్ లో వృద్ధ మిత్ర వృద్ధుల స్వచ్ఛంద కమిటీలను ఏర్పాటు చేయుట ద్వారా పోలీస్ స్టేషన్ పరిధిలోని వృద్ధుల సమస్యలు వాళ్ళ స్థితిగతులను అధ్యయనం చేయుట స్టేషన్ పరిధిలోని వృద్ధుల యొక్క సమాచారం సేకరించుట వారి నుంచి వచ్చిన ఫిర్యాదులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుట ఫిర్యాదులను కౌన్సిలింగ్ వృద్ధ మిత్ర కౌన్సిలింగ్ ద్వారా పరిష్కరించుటకు తద్వారా వృద్ధులలో భరోసాను మనోధైర్యాన్ని కల్పించుట అనే అంశాలపై వివరించుట జరిగింది. స్పందించిన గౌరవ కమిషనర్, నోడల్ ఆఫీసర్ తో సవివరంగా చర్చించుటకు అవకాశం ఇచ్చి ఉన్నారు గౌరవ ఎం రవి ఆఫీసర్ తో వృద్ధులను తల్లిదండ్రులను పోషించుటలో మానవతా విలువలకు తిలోదకాలు ఇచ్చి భారంగా పరిణమించిన విషయాన్ని తద్వారా వృద్ధుల వేదనతో గెంటివేతలకు ఈచడింపులకు చివరికి ఆత్మహత్యల వరకు కూడా వెళుతున్న సంఘటనలు హృదయ విధారకంగా ఉంటున్నవి పెరుగుతున్న వృద్ధులపై అగైత్యాలు వ్యవస్థలో ఉన్న నిర్ణయం వృద్ధాప్యము వరంగా కాకుండా శాపంగా మారుతున్న పరిస్థితులను వివరిస్తూ సమర్థవంతంగా చట్టం అమలులో పోలీస్ శాఖ కీలకపాత్ర వహించవలసినదిగా ప్రతినిధి వర్గము అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తేరాల యుగంధర్ కార్యదర్శి మార్క రవీందర్ గౌడ్ సంయుక్త కార్యదర్శి, తాడూరి లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు గౌరవ పోలీస్ కమిషనర్ సహకారంతో గతంలో మా సంస్థ పక్షాన కేయుసి పోలీస్ స్టేషన్ లో హనుమకొండ మడికొండ పోలీస్ స్టేషన్లలో వృద్ధమిత్రను వృద్ధుల స్వచ్ఛత కమిటీలను ఏర్పాటు చేసి కమిటీ సభ్యుల ద్వారా ప్రారంభోత్సవాలు జరిగినవి అయినప్పటికీ ఆయా పోలీస్ స్టేషన్లో వచ్చిన ఫిర్యాదుల విషయంలో కానీ ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో సేకరించవలసిన వృద్ధుల సమాచార విషయంలో గాని ఏమాత్రం నియమాలు అమలులో ముందుకు సాగుటలేదు ఆ విధంగా జరగడం ఆవేదనతో వారి ముందు మా ఆవేదనను వెలిబుచారు. 2007 చట్టం నియమావళి 2011 అమలు జిల్లా కమిటీ గౌరవ కలెక్టర్ చైర్మన్గా జరుగు సమావేశములలో చేసిన తీర్మాణముల పట్ల చట్టం అమలులో కూడా అధికారులు పని ఒత్తిడి అంటూ అమలు చేయకపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నాము.



# మహాదేవపుర దళిత సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే జయంతి

**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

సామాజిక ఉద్యమ మార్గదర్శి, బహుజన చైతన్య దీప్తి, వివక్షలపై పోరాడి, మహిళా విద్యకు విశేష కృషి చేసిన సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని మహాదేవపుర నియోజకవర్గంలోని పాటందురు అగ్రహార ఎన్ఎఎస్పి కన్వర్షన్ హాల్లో మహాదేవపుర దళిత సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1952లో వచ్చిందని, అంతకుముందే నాగరికత లేని రోజుల్లో మహాత్మ జ్యోతిరావు పూలే తన జీవితమంతా బడుగు బలహీనవర్గాల ప్రజలకు అంకితం చేశారన్నారు.ఆ రోజుల్లో అణగారిన వర్గాల ప్రజలకు విద్య నేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేశారన్నారు ఆనాడు స్త్రీలకు స్వేచ్ఛ ఉండేది కాదని, తరతరాలుగా అణచివేతకు గురయ్యారన్నారు. చదువు ద్వారానే అభివృద్ధి చెందాలనే మహోన్నత ఆశయంతో స్త్రీలు కూడా చదువుకుంటేనే పురుషులతో సమానంగా ఎదగగలరని ఆ రోజుల్లో తన సతీమణి సావిత్రిబాయి ద్వారా బాలికలకు ప్రత్యేకంగా పాఠశాలను ఏర్పాటుచేసిన ఘనత పూలేదన్నారు. ఆ రోజుల్లో మహిళలు యుక్త వయసులో భర్త చనిపోతే వారు గుండు చేసుకుని జీవితకాలమంతా వంటింట్లోనే మగ్గిపోవలసిన పనిలేదని వితంతు వివాహాలను ప్రోత్సహించి వారిలో కొత్త ఆశలు చిగురించేలా



చేశారన్నారు. భారత దేశంలో సాంఘిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహనీయులు జ్యోతిరావు పూలే,మహారాష్ట్రకు చెందిన పూలే ఆనాటి పరిస్థితుల్లో ఎన్నో సమస్యలు గుర్తించి అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం ఎనలేని కృషి చేశారన్నారు. ఆనాడు కులవివక్ష, అంటరానితనం వంటి చాలా దారుణమైన పరిస్థితులు ఉండేవన్నారు. సమాజంలో అందరూ సమానంగా ఉండాలని ఆయన ఎంతగానో కృషి చేశారన్నారు.ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించినప్పుడు అందరూ సమాజంలో ఎదగడానికి ఆస్కారం ఉంటుందని తొలినాళ్లలోనే గ్రహించిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆనాటి బ్రిటిష్ ప్రభుత్వం అగ్రవర్ణాల వారికి చదువుకోవాలని ప్రోత్సహించినప్పుడు పూలే దానిని ఖండించి అందరికీ సమాన అవకాశాలు రావాలంటే అందరికీ చదువు అవసరమని చాటి చెప్పారన్నారు.దేశంలోనే మొట్టమొదటిసారిగా బాలికల విద్య కోసం ఒక ప్రత్యేక పాఠశాలను నెలకొల్పారన్నారు. తన సతీమణి సావిత్రిబాయి ద్వారా చదువు చెప్పించారన్నారుసత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి తన తుది శ్వాస ఉన్నంతవరకు సంఘ సంస్కరణలకే తన జీవితాన్ని ధారపోశారన్నారు.అలాంటి మహోన్నత వ్యక్తిని తలుచుకుంటూ ఆయన ఆశయాలను, ఆదర్శాలను గుర్తు చేసుకుంటూ ఆయన అడుగుజాడల్లో నడవాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహాదేవపుర దళిత సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విక్రమ్, ఎస్ కె వెంకటేష్, విజయన్, ఎస్ కె మదేశ్, శోభ మరియు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యతోనే ప్రగతి సాధ్యమని గుర్తించిన పూలే

**జయంతి సందర్భంగా కార్యదర్శి నివాళి**

**హైదరాబాద్,ఏప్రిల్11(జై భీమ్ న్యూస్):**

విద్యతోనే ప్రగతి సాధ్యమని భావించి మహాత్మా జ్యోతి బా పూలే బడుగు, బలహీన వర్గాల విద్య కు ఎంతో ప్రాధ్యానత ఇచ్చారని, ఆయన చూపిన బాట నేటికి అనుసరణీయమని మహాత్మా జ్యోతి బా పూలే బిసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, కొనియాడారు. జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సంక్షేమ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతి బా పూలే బిసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ జాయింట్ సెక్రటరీ జి. తిరుపతి, డిప్యూటీ సెక్రటరీ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాజేంద్రనగర్ బాలికల గురుకుల పాఠశాల లో జరిగిన కార్యక్రమంలో జ్యోతి బా పూలే దంపతుల సేవలను సైదులు గారు విద్యార్థులకు వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని ఆయన సుచించారు. మహిళల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త జ్యోతి బా పూలే అన్నారు. విద్య ద్వారా సాధికారత సాధ్యమని ఆయన చెప్పిన అంశాలు స్ఫూర్తిగా నిలిచాయని పేర్కొన్నారు. కుల వివక్షను, సమాజంలో అసమాతనలను పారదోలేందుకు విద్య ఒక్కటే మార్గమన్నారు. కుల వ్యవస్థ నిర్మూలనకు ఎంతో కృషి చేసిన జ్యోతిబా పూలే బాలిక విద్య కు ప్రాధాన్యత ఇస్తూ తన భార్య సావిత్రి బా పూలే గారికి చదువు చెప్పడంతో పాటు ఆమె ద్వారా వందలాది మంది బాలికలకు విద్యను అందించారని ఆయన గుర్తుచేశారు. బాలికల కోసం మొదట పాఠశాలలు ఏర్పాటు- చేసిన ఘనత వారిదే, వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పేదవారికి విద్యను అందించడానికి విశేష కృషి చేస్తోందన్నారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులందరికీ చదువుతో పాటు- వారి ప్రతిభాపాటవాలు గుర్తించి క్రీడారంగాల్లో శిక్షణ ఇస్తూ మంచి పౌరులుగా తీర్చిదిద్దుతున్నామని సైదులు గారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. అనిత, ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థినీలు పాల్గొన్నారు.


## వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా సుధీర్ వలుస

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

వరంగల్ న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా సుధీర్ వలుస వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ ఎన్నికలు శుక్రవారం హోరా హోరీగా జరిగాయి. వరంగల్ జిల్లా బార్ నూతన అధ్యక్షుడిగా వలుస సుధీర్ తన సమీప అభ్యర్థి ఆనంద్ మోహన్ పై 48 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా రమాకాంత్, జాయింట్ కార్యదర్శిగా శ్రీధర్, మహిళా కార్యదర్శిగా శశిరేఖ, స్పోర్ట్స్ కార్యదర్శిగా శివప్రసాద్, కోశాధికారిగా అరుణ గెలువడంతో కోర్ట్ లో సంబరాలు చేస్తున్నారు.



## కుల వివక్ష నిర్మూలన కోసం జ్యోతిరావు పూలే పోరాటం



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా విద్య, తెలంగాణ రాష్ట్ర శాలివాహన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు అమరావతి సారంగపాణి,ఆల్ ఇండియా రజక సంఘం ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరిలు స్మరించుకున్నారు.ములుగు రోడ్డులోని మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు..పూలే త్యాగాలను, సమాజానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేశారని అన్నారు. ఆ మహానీయుని స్మృతికి ఘన నివాళులు అర్పిస్తున్నానని చెప్పారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలన కోసం పూలే అలుపెరుగని పోరాటం చేశారని తెలిపారు. స్త్రీ విద్య కోసం పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే అని ఉద్ఘాటించారు. సమసమాజ నిర్మాణంలో జ్యోతిరావు పూలే కీలక పాత్ర పోషించారని గుర్తుచేసుకున్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ ఉపాధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల కలెక్టరేట్లో ఏసీబీ రైడ్..

**జగిత్యాల జిల్లా జై భీమ్ న్యూస్**

జగిత్యాల కలెక్టరేట్ లోని ట్రెజరీ ఆఫీసులో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు రూ. 7 వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ ఆఫీసర్లు. ఓ వ్యక్తికి సాంక్షన్ చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ రఘు. నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు.



## రాజ్యాంగాన్ని అవమాన పాటిస్తున్న బీజేపీ

**రాజ్యాంగ పరిరక్షణ కమిటీ చైర్మన్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రాజ్యాంగ పరిరక్షణ కమిటీ చైర్మన్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి, పీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి టిపిసి సభ్యులు బొమ్మలపల్లి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం కు రాజ్యాంగ పరిరక్షణ కమిటీ చైర్మన్ అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా ఇనుగల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ గత పది ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బిజెపి రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతిస్తూ ఆ ప్రజాస్వామ్య పాలన కొనసాగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, దామెర గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు ఠాగూర్ రామ్ సింగ్, దామెర మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి. మాజీ ఎంపిటిసి గొర్రె ఆదం ఎండి అత్తర్ అలీ. హనుమకొండ ఎస్సీ సెల్ చైర్మన్ గొర్రె మహేందర్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్, కాంగ్రెస్ యూత్ ఉపాధ్యక్షుడు భీమ్ రాజ్, మాజీ మండల అధ్యక్షులు సంతాజి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, గోడిశాల యాదగిరి గౌడ్, పొన్నం యువసేన వ్యవస్థాపకులు తంగళ్ళపల్లి రమేష్,మహిళా అధ్యక్షురాలు సుష్మ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎల్తూరి రత్నాకర్, సిద్దిపేట మాజీ యూత్ ప్రధాన కార్యదర్శి మంద సుమన్, చల్లారి వేణు, యూత్ కాంగ్రెస్ నాయకులు గొడిశాల అర్జున్ గౌడ్, ఓబీసీ సెల్ అధ్యక్షుడు గొడిశాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# తగ్గిన టిసిఎస్ లాభాలు




దేశంలోనే అతిపెద్ద టెక్నాలజీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) నికర లాభాల్లో తగ్గుదల చోటు చేసుకుంది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2024-25) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 2 శాతం తగ్గుదలతో రూ.12,224 కోట్ల లాభాలను ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రమైఆసికంలో రూ.12,434 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.61,237 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ4లో రూ.64,479 కోట్లకు పెరగడం విశేషం. ఆర్థిక ఫలితాల సందర్భంగా రూ.1 ముఖ విలువ కలిగిన షేర్‌పె రూ.30 చొప్పున తుది డివిడెండ్‌ను చెల్లించేందుకు కంపెనీ బోర్డు నిర్ణయిచింది. వరుసగా రెండో త్రైమాసికంలోనూ మెరుగైన ఆర్డర్ బుక్ సాధించామని టిసిఎస్ సిఇఒ కృతివాసన్ తెలిపారు. వార్షిక ఆదాయం 30 బిలియన్ డాలర్లను దాటడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు. గడిచిన క్యూ4లో కొత్తగా 625 మంది ఉద్యోగులను తీసుకున్నామని ఆ సంస్థ హెచ్ఆర్ చీఫ్ మిలింద్ లక్కడ్ పేర్కొన్నారు. మొత్తం ఉద్యోగుల సంఖ్య 6.07 లక్షలకు చేరిందన్నారు.

# ముదిరిన వాణిజ్య యుద్ధం

### అగ్రదేశాల మధ్య తీవ్రరూపం



అగ్రదేశాల మధ్య వాణిజ్య యుద్ధం తీవ్రరూపం దాల్చింది. చైనా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 104 శాతం టారిఫ్‌లు అమలు చేస్తున్నట్లు అమెరికా తెలిపింది. ఇవి ఏప్రిల్ 9 నుంచి అమలులోకి రానున్నాయని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ వెల్లడించారు. దీనికి చైనా కూడా దీటుగా బదులిచ్చింది. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 84 శాతానికి పెంచుతున్నట్లు చైనా తెలిపింది. కొత్త సుంకాలను ఏప్రిల్ 10 నుంచి అమలు చేయనున్నట్లు స్పష్టం చేసింది. ఇంతక్రితం ఏప్రిల్ 2 నుంచి చైనా దిగుమతులపై 54 శాతం సుంకాలు విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. దీనికి ప్రతీకారంగా చైనా కూడా అమెరికా దిగుమతులపై 34 శాతం సుంకాలు అమలు చేయనున్నట్లు వెల్లడించింది. దీనిపై ట్రంప్ తీవ్ర అభ్యంతరం, ఆగ్రహం వ్యక్తం చేశారు. 34 శాతం సుంకాలను వెనక్కి తీసుకోకపోతే అదనంగా 50 శాతం టారిఫ్‌లు అమలు చేస్తానని సోమవారం హెచ్చరించారు. ట్రంప్ హెచ్చరికను లెక్కచేయకపోవడంతో సుంకాలను 104 శాతం పెంచింది. ఎత్తుకు పై ఎత్తులతో రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు వాణిజ్య యుద్ధానికి దిగడంతో ప్రపంచ దేశాలు తీవ్ర కలవరపడుతోన్నాయి. ఈ పరిణామాలు వర్ధమాన దేశాలపై తీవ్ర ప్రభావం చూపనున్నాయి. గత మార్చి వరకు చైనా వస్తువులపై అమెరికా కేవలం 10 శాతం సుంకాలు విధిస్తూ వచ్చింది. దీన్ని తాజాగా పది రెట్లకు పెంచినట్లయ్యింది. చైనా బాటలోనే కెనడా కూడా తాజాగా కొరఢా ఝులిపించింది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే వాహనాలు, వాటి పరికరాలపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు స్పష్టం చేసింది. యుఎస్ నుంచి ఆ దేశం ప్రతీ ఏడాది 67వేల యూనిట్ల వాహనాలను దిగుమతి చేసుకుంటుంది.

# 'లులు' చేతికి మంజీరా మాల్

దివాలా పరిష్కార ప్రక్రియలో ఉన్న హైదరాబాద్, కూకట్‌పల్లిలోని మంజీరా మాల్ భవనం.. అంతర్జాతీయ రిటైల్ సంస్థ లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ పరమైంది. మంజీరా మాల్ రుణదాతలకు రూ.318.42 కోట్లు చెల్లించేందుకు లులు ఇంటర్నేషనల్ చేసిన ప్రతిపాదనకు రుణదాతల కమిటీ (సీఓసీ), ఎన్‌సీఎల్‌టీ, హైదరాబాద్ బెంచ్ ఆమోదం తెలపడంతో ఇది సాధ్యమైంది. ప్రస్తుతం ఇదే భవనంలో లులు మాల్ అద్దె పద్ధతిలో తన భారీ రిటైల్ మాల్ నిర్వహిస్తోంది. ఇప్పుడు ఏకంగా ఈ భారీ మాల్ భవనానికి యజమాని కాబోతోంది. 2023లో దివాలా పిటిషన్ దాఖలు: మంజీరా మాల్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త జీ యోగానంద్ మంజీరా రిటైల్ హెూల్డింగ్స్ పేరుతో ప్రమోట్ చేశారు. అయితే తమకు చెల్లించాల్సిన రూ.317.30 కోట్ల బకాయిలను చెల్లించలేక పోవడంతో రుణదాతలైన క్యాటలిస్ట్ ట్రస్టీషిప్ లిమిటెడ్, ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ 2023 జూలైలో మంజీరా రిటైల్ హెూల్డింగ్స్‌పై జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ), హైదరాబాద్ బెంచ్‌లో దివాలా పిటిషన్ దాఖలు చేశాయి. మొత్తం 49 సంస్థలు ఈ మాల్‌పై ఆసక్తి చూపించినప్పటికీ చివరికి ఏడు సంస్థలు మాత్రమే పోటీలో నిలిచాయి. అందులో అత్యధికంగా కోట్ చేసిన లులు ఇంటర్నేషనల్ షాపింగ్ మాల్స్ బిడ్‌కు ఎన్‌సీఎల్‌టీ, సీఓసీ ఆమోదం తెలిపాయి.







# మారుతి వ్యాగన్‌ఆర్ కారులో 6 ఎయిర్‌బ్యాగ్‌లు!

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్ కంపెనీలలో మారుతి ఒకటి. ఆ కంపెనీ చాలా కాలంగా ఈ స్థానాన్ని నిలుపుకుంది. భవిష్యత్తులో కూడా ఈ స్థానాన్ని నిలబెట్టుకోవడానికి కంపెనీ ఇప్పుడు భద్రతా లక్షణాలపై దృష్టి సారిస్తోంది. వినియోగదారులు ఇప్పుడు సరసమైన ధరలతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని మారుతి తన బెస్ట్ సెల్లింగ్ కార్లలో ఒకటైన వ్యాగన్‌ఆర్‌లో భద్రతను పెంచింది. ఇప్పుడు ఈ కారు దాని ప్రధాన ప్రత్యర్థి టాటా కంటే సురక్షితమైనదిగా పరిగణిస్తుంది. మారుతి వ్యాగన్‌ఆర్ లో 6 ఎయిర్ బ్యాగులు: మారుతి వ్యాగన్‌ఆర్ భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన, ఇష్టపడే కార్లలో ఒకటి. ఈ బ్రాండ్ ఇప్పుడు భద్రతపై తీవ్రమైన శ్రద్ధ చూపుతోంది. బ్రెజ్జా, సెలెరియో, గ్రాండ్ విటారా వంటి కార్లలో ఇప్పటికే ఆరు ఎయిర్‌బ్యాగ్‌లను చేర్చింది. వ్యక్తిగత వినియోగంతో పాటు క్యాబ్ సేవలకు కూడా బాగా ప్రాచుర్యం పొందిన వ్యాగన్‌ఆర్ ఇప్పుడు 6 ఎయిర్‌బ్యాగ్‌లతో అప్‌డేట్ చేసింది. కేవలం 2 ఎయిర్‌బ్యాగ్‌లను మాత్రమే అందించింది. గ్లోబల్ చీజాన్గా భద్రతా రేటింగ్ 4 స్టార్ రేటింగ్ ఉంది. అదే సమయంలో మారుతి వ్యాగన్‌ఆర్ ధరలో 6 ఎయిర్‌బ్యాగ్‌లను జోడించినప్పటికీ ఎటువంటి మార్పు చేయలేదు. వ్యాగన్‌ఆర్ ధర రూ. 6.61 లక్షల నుండి ప్రారంభమై రూ. 8.73 లక్షల వరకు (ఆన్-రోడ్, ముంబై) ఉంటుంది.

# ప్రపంచ టాప్ 100లో హైదరాబాద్ విమానాశ్రయం



భారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది. పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది. అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపరంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహరాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు...గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచుకున్నాయి. ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం ఇది 13వ సారి.

# జియో నుంచి దిమ్మదిరిగే రీఛార్జ్ ప్లాన్!

రిలయన్స్ జియో తన వినియోగదారుల కోసం ఎన్నో రీఛార్జ్ ప్లాన్స్‌ను ప్రవేశపెడుతోంది. తక్కువ ధరల్లో కూడా అనేక ప్లాన్స్ ఉన్నాయి. ఇప్పుడు కేవలం రూ.601 రీఛార్జ్‌తోనే ఏడాది వ్యాలిడిటీని అందుకోవచ్చు. మరి ఈ ప్లాన్ ప్రత్యేక ఏమిటి..? ముఖేష్ అంబానీ కంపెనీ రిలయన్స్ జియో చౌక నుండి ఖరీదైన వరకు ప్రతి శ్రేణిలో ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ ప్లాన్‌లను కలిగి ఉంది. కానీ చాలా చౌకైన రీఛార్జ్ ప్లాన్‌ను ప్రవేశపెడుతోంది జియో. ఇది తక్కువ ధరకే గొప్ప ప్రయోజనాలను అందిస్తోంది. ఈ ప్లాన్ ధర రూ. 601. ఈ ప్లాన్ గురించి ప్రత్యేకత ఏమిటంటే మీరు దీన్ని మీ కోసం కొనుగోలు చేయవచ్చు లేదా మీరు ఇష్టపడే వ్యక్తికి ఈ ప్లాన్‌ను బహుమతిగా కూడా ఇవ్వవచ్చు. అయితే, మీరు ఈ జియో ప్లాన్‌ను అపరిమిత 5+ డేటాతో పొందుతారు. కానీ ఈ ప్లాన్‌కు ఒక షరతు ఉంది. దానిని తప్పనిసరిగా పాటించాలి. రూ. 601 ఖర్చు చేయడం ద్వారా మీరు ఏ ప్రయోజనాలను పొందుతారు? రిలయన్స్ జియో అధికారిక వెబ్‌సైట్ ప్రకారం.. రూ. 601 రిలయన్స్ జియో ప్లాన్ యూజర్ నాన్ 5+ ప్లాన్‌ను 1 సంవత్సరానికి అపరిమిత 5+ ప్లాన్‌గా అప్‌గ్రేడ్ చేస్తుంది. ఈ వోచర్ షరతు ఏమిటంటే, కనీసం 1.5 +దీ డేటా ఉన్న ప్లాన్ మీకు లేదా జియో నంబర్‌ను బహుమతిగా ఇస్తున్న వ్యక్తికి యాక్టివ్‌గా ఉండాలి. జియో 5+ వోచర్ రూ.199, రూ.239, రూ.299, రూ.319, రూ.329, రూ.579, రూ.666, రూ.769, రూ.899 వంటి అనేక ప్రసిద్ధ రీఛార్జ్ ప్లాన్‌లతో పనిచేస్తుంది. మీరు ఇప్పటికే ఈ ప్లాన్‌లలో ఒకదానిలో ఉంటే మీరు అర్హులే. మీరు వోచర్‌ను యాక్టివేట్ చేసినప్పుడు మీ బేస్ ప్లాన్ చెల్లుబాటు అవుతుందని నిర్ధారించుకోండి. దురదృష్టవశాత్తూ ఏంటంటే 1.5 +దీ ప్లాన్ లేదా రూ. 1,899 వార్షిక రీఛార్జ్ ప్లాన్‌ని ఉపయోగిస్తుంటే, ఈ వోచర్ మీకు పని చేయదు. 601 రూపాయలు ఖర్చు చేసిన తర్వాత మీకు 12 వోచర్లు లభిస్తాయి. అంటే ప్రతి నెలా ఒక వోచర్. గరిష్టంగా వోచర్‌కు 30 రోజుల పరిమితి ఉంటుంది. అంటే మీ బేస్ ప్లాన్‌కు 28 రోజుల చెల్లుబాటు ఉంటే, అపరిమిత 5+ ప్రయోజనాలు ఆ కాలానికి అదే సంఖ్యలో రోజులు ఉంటాయి. అయితే, వార్షిక వోచర్ మొత్తం 12 అటువంటి వోచర్‌లను అందిస్తుంది. 12 నెలల్లో అవసరమైనప్పుడు వాటిని యాక్టివేట్ చేసుకునే స్వేచ్ఛను మీకు ఇస్తుంది.



# కదం తొక్కిన కెఎల్ రాహుల్

చిన్నస్వామి మైదానంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబి)పై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం సాధించింది. బెంగళూరు నిర్దేశించిన 164పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ జట్టు 17.5 ఓవర్లలో కేవలం 4 వికెట్లు కోల్పోయి ఛేదించింది. వికెట్ కీపర్ కెఎల్ రాహుల్(93నాటౌట్‌బీ 53బంతుల్లో 7ఫోర్లు, 6సిక్సర్లు)కి తోడు స్టబ్స్(38నాటౌట్‌బీ 23బంతుల్లో 4ఫోర్లు, సిక్సర్) మ్యాచ్‌ను ముగించారు. టాపార్డర్ బ్యాటర్లు డుప్లెసిస్(2), ఫ్రేజర్(7), అభిషేక్ పోరెల్(7) నిరాశపరిచినా.. కెఎల్ రాహుల్ క్రీజ్‌లో నిలదొక్కుకొని మ్యాచ్‌ను ముగించడం విశేషం. అంతకుముందు టర్నింగ్ పిచ్ మీద ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్నర్లు రాణించారు. ఓపెనర్ సాల్ట్‌కు తోడు చివర్లో టిమ్ డేవిడ్ మాత్రమే బ్యాటింగ్‌లో రాణించారు. దీంతో తొలిగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 163పరుగులు చేసింది. పవర్ ప్లేలో ధాటిగా ఆడిన ఓపెనర్ ఫిలిప్ సాల్ట్(37) టాప్ స్కోరర్. విప్‌రాజ్ నిగమ్ బౌలింగ్‌లో పెద్ద షాట్ ఆడిన రజత్ పటిదార్(25), విరాట్ కోహ్లీ(22)లు విఫలమయ్యారు. అయితే.. టిమ్ డెవిడ్(37 నాటౌట్) మెరుపు బ్యాటింగ్‌తో బెంగళూరును ఒడ్డున పడేశాడు. డెత్ ఓవర్లలో రెచ్చిపోయిన అతడు 2 ఫోర్లు, 4 సిక్సర్లు బాదాడు. తొలుత సాల్ట్ తనదైన శైలిలో ధాటిగా ఆడి ఢిల్లీ బౌలర్ల గుండెల్లో గుబులు రేపాడు. మిచెల్ స్టార్క్ వేసిన 3వ ఓవర్లో రెచ్చిపోయిన అతడు తొలి బంతిని సిక్సర్‌గా మలిచి ఆ తర్వాత 4, 4, 6, 4 బాది 30 పరుగులు రాబట్టాడు. అ తర్వాత అక్షర్



బౌలింగ్‌లో విరాట్ సిక్సర్ బాది స్కోర్ 60 దాటించాడు. అయితే.. ఆ తర్వాత బంతికే సింగిల్ తీసే క్రమంలో సాల్ట్ రనౌటయ్యాడు. అభిషేక్ పొరెల్ విసిరిన బంతి అందుకున్న రాహుల్ వికెట్లను గిరాటేశాడు. దాంతో,61 వద్ద ఆర్సీబీ తొలి వికెట్ పడింది. ముకేశ్ కుమార్ బౌలింగ్‌లో దేవ్‌దత్ పడిక్కల్(1) ఔటయ్యాడు. కోహ్లి సైతం విప్‌రాజ్ నిగమ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో జోరు పెంచాడు. కానీ, అదే ఓవర్లో పెద్ద షాట్ ఆడబోయి మిచెల్ స్టార్క్‌కు దొరికాడు. అంతే.. అక్కడి నుంచి ఆర్సీబీ స్కోర్ వేగం తగ్గిపోయింది. ఢిల్లీ బౌలర్లలో విప్‌రాజ్ నిగమ్, కుల్దీప్ యాదవ్‌కు రెండేసి, ముఖేశ్ కుమార్, మోహిత్ శర్మకు ఒక్కో వికెట్ దక్కాయి.

## కెప్టెన్ల మీటింగ్‌కి డుమ్మా కొట్టిన డేవిడ్ భాయ్..

//ూూ 2025 ప్రారంభానికి ముందు కెప్టెన్ల మీటింగ్‌ను స్కిప్ చేసిన డేవిడ్ వార్నర్, తన జట్టుతో ప్రాక్టీస్ మ్యాచ్‌కు ప్రాధాన్యత ఇచ్చాడు. వర్షం కారణంగా వాయిదా పడిన సాధనను కవర్ చేస్తూ, జట్టు కాంబినేషన్లపై దృష్టి పెట్టాడు. కెమెరాల ముందు కాకుండా //ూూ 2025 ప్రారంభానికి ముందు నిర్వహించిన అధికారిక కెప్టెన్ల సమావేశంలో డేవిడ్ వార్నర్ గైర్హాజరుకావడం చాలామంది అభిమానులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కరాచీ కింగ్స్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితుడైన ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్ వార్నర్, పాకిస్తాన్ సూపర్ లీగ్ (%ూూ%) మూడవ విడత ప్రారంభానికి ముందు జరిగే మీడియా సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా, అతను దాన్ని స్కిప్ చేశాడు. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్ వంటి స్టార్ కెప్టెన్లతోపాటు వార్నర్ కూడా ఉంటాడని అభిమానులు ఆశించగా, అతను కనపడకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ గైర్హాజరీకి కారణం ఏదైనా ఆరోగ్య సంబంధం కాదు, ఆలస్యం కాదు, అది పూర్తిగా భావించే స్థాయి నిర్ణయమే అని తెలిసింది. వాస్తవానికి, వార్నర్ మీడియా సమావేశానికి హాజరు కాకుండా, తన జట్టు ఇంట్రా-స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌కు ప్రాధాన్యత ఇచ్చాడు. కరాచీ కింగ్స్ శిబిరంలోని సమాచారం ప్రకారం, వర్షం కారణంగా ముందురోజు సాధన భంగపడడంతో, వార్నర్ మిగిలిన సమయంలో తన జట్టును సమగ్రమైన విధంగా పరిశీలించేందుకు నిర్ణయించుకున్నాడు. కెప్టెన్‌గా తన ఆటగాళ్ల ప్రదర్శనను సమీక్షించి, సరిగా కాంబినేషన్లు అమలులో పెట్టేందుకు అతను ఫోకస్ చేశాడు. టోర్నీ మొదలయ్యే ముందు జట్టుతో సమయం గడపడం, వ్యూహాలను సెట్ చేయడం అనే లక్ష్యంతో మీడియా సమావేశాన్ని పక్కన పెట్టాడు. కెమెరాల ముందు మెరిసేందుకు కాదు, మైదానంలో జట్టును మెరిపించేందుకు సిద్ధమవుతున్నాడన్నది ఈ చర్య ద్వారా స్పష్టమవుతుంది. అతని గైర్హాజరీ తర్వాత, కరాచీ కింగ్స్ తరపున వైస్ కెప్టెన్ హసన్ అలీ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. హసన్, తన ఉత్సాహంతో పాటు జట్టుపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సీజన్‌లో తమ ప్రదర్శన మళ్లీ చర్చకు వస్తుందని తెలిపాడు. నేషనల్ బ్యాంక్ స్టేడియంలో తమ ఆతిథ్యపు మ్యాచ్‌లు అభిమానులకు నిజమైన విజువల్ ట్రీట్‌గా ఉండబోతాయని హామీ ఇచ్చాడు. ఇక కరాచీ కింగ్స్ జట్టును పరిశీలిస్తే, వారు ఈసారి బలమైన యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. డేవిడ్ వార్నర్ నాయకత్వంలో, హసన్ అలీ, ఆడమ్ మిల్నే, అబ్బాస్ అఫ్రిది లాంటి గట్టి పేసర్లతో బౌలింగ్ విభాగం పటిష్టంగా ఉంది. బ్యాటింగ్‌లో జేమ్స్ విన్స్, కేన్ విలియమ్సన్, లిట్టన్ దాస్ లాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు.



## చెన్నైకి చావోరేవో

వరుస ఓటములతో సతమతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్‌కు శుక్రవారం కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగే పోరు చావోరేవోగా మార నుంది. ఈ సీజన్‌లో చెన్నై ఐదు మ్యాచులు ఆడి నాలుగింటిలో పరాజయం చవిచూసింది. దీంతో చెన్నై ప్లేఆఫ్ అవకాశాలు క్లిష్టంగా మారాయి. ఈ నేపథ్యంలో ఇకపై జరిగే ప్రతి మ్యాచ్‌లో కూడా విజయం సాధించాల్సిన పరిస్థితి జట్టుకు నెలకొంది. గాయంతో కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ ఈ సీజన్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. అతని స్థానంలో సీనియర్ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ సారథ్య బాధ్యతలు చేపట్టాడు. అపార అనుభవజ్ఞుడైన ధోనీ మళ్లీ కెప్టెన్సీ స్వీకరించడంతో చెన్నై దశ తిరుగుతుందని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఇప్పటికే నాలుగు మ్యాచుల్లో ఓటమి పాలు కావడంతో చెన్నై నాకౌట్ అవకాశాలు సన్నగిల్లాయి. మిగిలిన మ్యాచుల్లో భారీ తేడాతో విజయాలు సాధిస్తే తప్ప చెన్నై ముందు కు వెళ్లే పరిస్థితి కనిపించడం లేదు. ఇలాంటి స్థితిలో అందరి కళ్లు కెప్టెన్ ధోనీపైనే నిలిచాయి. అతను జట్టును ఎలా ముందుకు తీసుకెళుతాడనేది అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. మరోవైపు కోల్‌కతాకు కూడా ఈ మ్యాచ్ సవాల్‌గా తయారైంది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి నైట్‌రైడర్స్ ఆశించిన స్థాయిలో రాణించలేక పోతోంది. ఇప్పటి వరకు ఐదు మ్యాచుల్లో రెండు విజయాలు మాత్రమే సాధించింది. దీంతో ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో కనిపిస్తోంది.




## క్వార్టర్స్‌కు కాస్ట్రో-కపిల ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్

ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్స్ సింగిల్స్‌లో భారత షట్లర్ల పోరాటం ముగియగా.. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధృవ్ కపిల-తానీసా కాస్ట్రో క్వార్టర్స్‌కు చేరారు. ప్రి క్వార్టర్స్‌కు చేరిన కిరణ్ జార్జి, ప్రియాన్ష రాజ్‌వత్‌తోపాటు పివి సింధు కూడా ఓటమిపాలైంది. గురువారం జరిగిన పురుషుల సింగిల్స్ ప్రి క్వార్టర్‌ఫైనల్లో ప్రియాన్షు 14-21, 17-21తో నరాకో(జపాన్) చేతిలో, కిరణ్ జార్జి 21-19, 13-21, 16-21తో విటిద్‌శరమ్(థారులాండ్) చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మహిళల సింగిల్స్‌లో పివి సింధు 11-21, 21-16, 16-21తో టాప్‌సీడ్ యమగుచి(జపాన్) చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక పురుషుల డబుల్స్‌లో రేతినసబాపతి-అంసక్రూనమ్ జోడీ 15-21, 14-21తో, మిక్స్‌డ్ డబుల్స్‌లో ప్రభుదేశ్-సూర్యా జంట 11-21, 14-21తో చైనా షట్లర్ల చేతిలో పరాజయాన్ని చవిచూశారు. ఇక తానీసా కాస్ట్రో-ధృవ్ కపిల జంట క్వార్టర్‌ఫైనల్లోకి దూసుకెళ్లింది. హోరాహోరీగా సాగిన ఈ పోరులో ధృవ్ కపిల-కాస్ట్రో జంట 12-21, 21-16, 21-18తో చైనీస్ తైపీ షట్లర్లపై గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరారు.




## చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్‌గా ధోని

చెన్నై: ఐపిఎల్ సీజన్-18లో పేలవ ఫామ్‌లో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్‌కు మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఈ సీజన్ మిగిలిన మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దీంతో అతడి స్దానంలో ఎంఎస్ ధోనికి మరోసారి జట్టు పగ్గాలను మేనెజ్‌మెంట్ అప్పగించింది. "రుతురాజ్ గైక్వాడ్ మోచేయి ఎముక విరిగింది. దీంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్ నుంచి రుతురాజ్ తప్పుకున్నాడు. అతడి స్దానంలో ఎంఎస్ ధోని కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నాడు" అని కేకేఆర్‌తో మ్యాచ్‌కు ముందు గురువారం విలేకరుల సమావేశంలో ఫ్లెమింగ్ పేర్కొన్నాడు. కాగా గైక్వాడ్ మార్చి 30న గౌహతి వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గైక్వాడ్ గైక్వాడ్ కుడి మోచేయికి గాయమైంది. ఆ మ్యాచ్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన ఓ షార్ట్ బాల్ గైక్వాడ్ మోచేయికి బలంగా తాకింది. వెంటనే రుతు తీవ్రమైన నొప్పితో విల్లవిల్లాడాడు. ఆ తర్వాత ఫిజియో సాయం తీసుకుని తన ఇన్నింగ్స్‌ను కొనసాగించాడు. ఈ సీజన్‌లో చెన్నై ఆడిన ఐదు మ్యాచ్‌లో కేవలం ఒక్క విజయంతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతోంది.



## ఆ జట్టు చెత్త రికార్డు ఆర్‌సిబి ఖాతాలోకి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు సొంత మైదానం చిన్నస్వామి స్టేడియం కలిసి రావడంలేదు. ఈ ఐపిఎల్‌లో ఆడిన రెండు మ్యాచ్‌లలలో ఆర్‌సిబి ఓటమిని చవిచూసింది. గురువారం ఆర్‌సిబి, డిసికి మధ్య జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ జట్టు ఘన విజయం సాధించింది. దీంతో ఆర్‌సిబి జట్టు చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకుంది. గతంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తన సొంత మైదానంలో 44 సార్లు ఓడిపోగా ఇప్పుడు ఆర్‌సిబి జట్టు 45 సార్లు ఓడిపోవడంతో ఆ రికార్డును తన ఖాతాలో వేసుకుంది. మ్యాచ్ అనంతరం ఆర్‌సిబి కెప్టెన్ రజత్ పటీదార్ మీడియాతో మాట్లాడారు. తాము బ్యాటింగ్ చేసే టప్పుడు పిచ్ బౌలింగ్‌కు అనుకూలంగా మారిందన్నాడు. తాము ప్రారంభంలో పిచ్‌ను గమనించిప్పుడు బ్యాటింగ్‌కు అనుకూలిస్తుందని భావించాం కానీ చివరలో మాత్రం బ్యాటింగ్ చేయడం కష్టంగా మారిందని వెల్లడించారు. నెక్ట్స్ మ్యాచ్‌లో తాము చేసిన తప్పులను సరిదిద్దుకుంటామని వివరణ ఇచ్చాడు. టిమ్ డేవిడ్ ఆఖర్లో ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చాడని ప్రశంసించారు. పవర్ ప్లేలో తమ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేశారని కొనియాడారు. సొంత, బయట రికార్డుల గురించి తాను పట్టించుకోను అని, నాణ్యమైన క్రికెట్ ఆడేందుకు మా జట్టు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నాడు.



## ఆయన జట్టును విజయాలబాట పట్టిస్తాడు

చెన్నై సూపర్‌కింగ్స్ జట్టు ఈ ఐపిఎల్ సీజన్‌లో అత్యంత చెత్త ప్రదర్శన చేస్తోంది. ఇప్పటివరకూ ఆడిన ఐదు మ్యాచుల్లో కేవలం 1 మ్యాచ్‌లో గెలిచి.. వరుసగా నాలుగు మ్యాచుల్లో ఓడిపోయింది. దీంతో జట్టు అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారు. అయితే ఆ జట్టులో తాజాగా ఓ కీలక మార్పు చోటు చేసుకుంది. జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ చేతికి గాయం కావడంతో అతను ఈ సీజన్‌కి దూరం కావడంతో.. సారథ్య బాధ్యతలను ఎంఎస్ ధోనీకి అప్పగిస్తున్నట్లు ఫ్రాంచైజీ ప్రకటించింది. దీంతో అభిమానుల్లో కొత్త ఉత్తేజం వచ్చింది. అయితే తాను జట్టుకు దూరం కావడం.. జట్టుకు ధోనీని కెప్టెన్ చేయడంపై రుతురాజ్ స్పందించాడు. తాను ఈ సీజన్‌కి దూరం కావడం బాధిస్తోందని.. ఇప్పటివరకూ తనకు మద్దతిచ్చిన ప్రతీ ఒక్కరికి అతడు ధన్యవాదాలు తెలిపాడు. 'ఇది మాకు సవాల్‌తో కూడిన సీజన్. మాకు ఓ యంగ్ వికెట్ కీపర్ ఉన్నారు. ఆయన జట్టును ముందుకు తీసుకువెళ్తాడు. మళ్లీ సిఎస్‌కెని విజయాలబాట పట్టిస్తాడు. డగౌట్‌లో ఉంటూనే జట్టుకు మద్దతు ఇస్తా. ఈ క్లిష్ట పరిస్థితి నుంచి జట్టు బయటపడాలి. ఈ సీజన్‌ని అంతా కలిసి కట్టుగా ఆడి ఘనంగా ముగించాలి' అని రుతురాజ్ వీడియో సందేశం ఇచ్చాడు.




జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## రాజమౌళి కొత్త టార్గెట్



ప్రపంచవ్యాప్తంగా మూవీ మేకర్స్ కలగా, జీవిత లక్ష్యంగా భావించే ఆస్కార్ అవార్డులు 2028తో వంద సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నాయి. ఈ సందర్భంగా స్టంట్ డిజైన్ అనే కొత్త విభాగంలో పురస్కారాలు ఇవ్వబోతున్నట్టు అకాడెమి అధికారికంగా ప్రకటించింది. ఎక్స్ లో పోస్ట్ చేసిన ఇమేజ్ లో ఆర్ఆర్ఆర్ నుంచి రామ్ చరణ్ పులి మీద దూకే షాట్ ని పొందుపర్చడంతో జక్కన్న పనితనం వాళ్ళను ఏ స్థాయిలో ప్రభావితం చేసిందో అర్థం చేసుకోవచ్చు. పది దశాబ్దాలుగా ఆస్కార్ లో స్టంట్స్ కి సంబంధించిన అవార్డు లేకపోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే అయినా ఇది నిజం.దీనికి రాజమౌళి స్పందించారు. 2027లో విడుదల కాబోతున్న సినిమాలకు స్టంట్స్ విభాగంలో అవార్డు ఇవ్వబోతున్నట్టు తెలిసి సంతోషం వ్యక్తం చేస్తూ అకాడమీ కీలక సభ్యులకు పేర్లతో సహా ప్రస్తావిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ జక్కన్నకు కొత్త టార్గెట్స్ మొదలయ్యాయి. వాటిలో మొదటిది ఎస్ఎస్ఎంబి 29 ఇంకో రెండేళ్లలో రిలీజ్ చేయడం. ఆర్ఆర్ఆర్ వచ్చిన మార్చి 27నే 2027లో విడుదల చేయబోతున్నట్టు వినిపిస్తున్న వార్త నిజమే అయితే కనక మహేష్ బాబు ఫ్యాన్స్ కి పండగే. యాక్షన్ ఎపిసోడ్లకు పెద్ద పీట వేస్తున్నారు కాబట్టి జక్కన్న మరింత జాగ్రత్తగా ఉంటారు. బడ్జెట్ విషయంలో ఎలాగూ రాజీ ఉండదు. కేవలం యాక్షన్ పరంగానే కాదు ఈసారి రాజమౌళి లక్ష్యాలు అన్ని డిపార్ట్ మెంట్స్ ని టార్గెట్ చేసుకుంటాయి. నిజానికి ట్రిపులార్ కు ఆయన ఆశించింది నాటు నాటు పాటకు కాదు. సాంకేతికంగా ఇతర విభాగాలకు వస్తుందని కష్టపడ్డారు. కానీ సంగీతానికి దక్కింది.

## మలినేని మాస్ ఉత్తరాదికి నచ్చిందా



క్రాక్, వీరసింహారెడ్డి, డాన్ శీను లాంటి బ్లాక్ బస్టర్లతో కమర్షియల్ దర్శకుడిగా మంచి ఫామ్ లో ఉన్న గోపిచంద్ మలినేని నిన్న జాట్ విడుదలతో బాలీవుడ్ లో అడుగు పెట్టాడు. గదర్ 2 ఇండస్ట్రీ హిట్ తర్వాత ఎన్నో కథలు, ఎందరో నిర్మాతలు వచ్చినా హీరో సన్నీ డియోల్ మన తెలుగు నిర్మాతలు మైత్రి, పీపుల్స్ మీడియాకు ఎస్ చెప్పడం అక్కడి పరిశ్రమ వర్గాలను ఆశ్చర్యపరిచింది. పైగా ఇదే ముందు మాస్ మహారాజా రవితేజతో చేయాలనుకున్న కథగా ప్రచారం జరగడం తెలుగు జనాల్లోనూ ఆసక్తి రేపింది. ప్రాథమికంగా వినిపిస్తున్న టాక్ చూస్తుంటే జాట్ ఉత్తరాది బిసి సెంటర్లలో వర్కౌట్ అయ్యేలానే కనిపిస్తోంది. కంటెంట్ పరంగా మలినేని రిస్క్ చేయలేదు. సేఫ్ గేమ్ ఆడాడు. టాలీవుడ్ ఫార్ములాని వాడుకున్నాడు. శ్రీలంక నుంచి ప్రకాశం జిల్లాకు వలస వచ్చిన రణతుంగ (రణదీప్ హుడా) అనే దుర్మార్గుడు ప్రకాశం జిల్లా మెట్టుపల్లి గ్రామాన్ని తన చెప్పు చేతల్లో ఉంచుకుని కోట్లకు పడగలెత్తుతాడు. అనుకోకుండా రైలు బ్రేక్ డౌన్ వల్ల అక్కడికి వచ్చిన బల్బీర్ ప్రతాప్ సింగ్ (సన్నీ డియోల్) కు రణతుంగ అనుచరులతో చిన్న సారీ విషయంగా గొడవ ఏర్పడి చిలికి చిలికి గాలివానగా మారుతుంది. కనికరం ఏ కోశానా లేని ఆ రాక్షసుడికి బల్బీర్ ఎలా బుద్ధిచెప్పాడనే పాయింట్ తో మొదటి నుంచి చివరి నుంచి మాస్ ఎలిమెంట్స్ తో నడుస్తుంది. సన్నీ డియోల్, ఇద్దరు విలన్లు మినహా అధిక శాతం తెలుగు ఆర్టిస్టులే జాట్ లో కనిపిస్తారు. రమ్యకృష్ణ, జగపతిబాబు, అజయ్ ఘోష్, రెజీనా ఇలా పెద్ద క్యాస్టింగ్ నిండిపోయింది. హీరో ఎంట్రీ పాతిక నిమిషాల తర్వాత జరగడం, సెకండాఫ్ లో పావు గంటకు పైగా సన్నీ మాయమైపోవడం లాంటి బలహీనతలు జాట్ స్థాయి మీద ప్రభావం చూపించాయి.

## ‘కృష్ణ లీల’ మోషన్ పోస్టర్ అద్భుతంగా ఉంది



యంగ్ టాలెంటెడ్ దేవన్ హీరోగా ఆయన స్వీయ దర్శకత్వంలో ఓ సూపర్ నేచురల్ లవ్ స్టోరీ రూపొందుతోంది. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ, మాటలు– అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమాకి ’కృష్ణ లీల’ అనే బ్యూటీఫుల్ టైటిల్ ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్, మోషన్ పోస్టర్ లాంచ్ ఈవెంట్ కు ముఖ్య అతిధులుగా హీరో నిఖిల్, బ్రహ్మశ్రీ ఎల్ వీ గంగాధర్ శాస్త్రి, డీవోపీ చోటా కే నాయుడు హాజరయ్యారు. టైటిల్ లాంచ్ ప్రెస్ మీట్ లో హీరో నిఖిల్ మాట్లాడుతూ “మోషన్ పోస్టర్ నాకు చాలా నచ్చింది. ఇందులో దేవ్ డిఫరెంట్ షేడ్స్ నాకు చాలా నచ్చాయి. కృష్ణ లీల పెద్ద హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను”అని అన్నారు. హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ “నాకు సినిమా జీవితాన్ని ఇచ్చిన మా నిర్మాతలు జ్యోత్స్న, అనిల్‌కు ధన్యవాదాలు. చోటా కె నాయుడుకు ఈ సినిమా కథ చెప్పాను. ఆయన కొన్ని మార్పులు చెప్పారు. అవి మాకు చాలా ఉపయోగపడ్డాయి”అని తెలియజేశారు. నిర్మాత జ్యోత్స్న మాట్లాడుతూ “మా సినిమా కృష్ణ లీల నిజంగా ఒక అద్భుతం. ప్రతి ఒక్కరినీ జీవితంలో కనెక్ట్ చేసే పాయింట్స్ ఇందులో ఉంటాయి. ప్రతి ఒక్కరికి ఈ సినిమా నచ్చుతుంది”అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సతీష్ ముత్యాల, అనిల్ కుమార్ పాల్గొన్నారు.




## తెగిన ప్రతి టికెట్టు సిద్దూ పేరు మీదే

నిన్న విడుదలైన సిద్దు జొన్నలగడ్డ ‘జాక్’కు ఆశించిన స్థాయిలో స్పందన లేదు. రివ్యూలు పెదవి విరిచేయగా పబ్లిక్ టాక్ సైతం ఏమంత ఆశాజనకంగా లేకపోవడం నిరాశ కలిగిస్తోంది. వాస్తవానికి ప్రీ రిలీజ్ బజ్ అంతగా లేదు. పాటలు క్లిక్ కాలేదు. దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ ఏమంత ఫామ్ లో లేరు. హీరోయిన్ వైష్ణవి చైతన్యకు ఇంకా ఫాలోయింగ్ ఏర్పడలేదు. బ్యానర్ వైపు నుంచి ఈవెంట్లు, ఇంటర్వ్యూలు, ప్రెస్ మీట్లు లాంటి రెగ్యులర్ ప్రమోషన్లు జరిగాయి కానీ ప్రత్యేకంగా పబ్లిసిటీ పరంగా ఆడియన్స్ దృష్టిని ఆకర్షించలేకపోయారు. దీని వల్ల అడ్వాన్స్ బుకింగ్స్ ట్రెండింగ్ లోకి రావడానికి టైం పట్టింది. ఇన్ని ప్రతికూలతలు మధ్య కూడా జాక్ డీసెంట్ ఓపెనింగ్స్ తెచ్చుకుంది. చాలా చోట్ల మంచి ఆక్యుపెన్సీలు నమోదయ్యాయి. పబ్లిక్ గుడ్ బ్యాడ్ అగ్లీ, జాట్ కన్నా దీనికే ప్రాధాన్యం ఇవ్వడం టికెట్ కౌంటర్ల వద్ద కనిపించింది. కరెంట్ బుకింగ్స్ పర్వాలేదని ట్రేడ్ వర్గాల రిపోర్ట్. ఇంత తక్కువ బజ్ లోనూ ఈ మాత్రం లాగిందంటే దానికి క్రెడిట్ సిద్ధూ జొన్నలగడ్డకే దక్కాలి. ఎందుకంటే డీజే టిల్లు, టిల్లు స్క్వేర్ తర్వాత యూత్ లో తనకంటూ ఫ్యాన్స్ వచ్చేశారు. కంటెంట్ ఎలా ఉన్నా మినిమమ్ ఫన్, ఎంటర్ టైన్మెంట్ తో నవ్విస్తాడనే అభిప్రాయం యువతలో ఉంది. నిన్న జాక్ థియేటర్లలో ఎక్కువ కనిపించింది వాళ్లే. ఏ కోణంలో చూసుకున్నా జాక్ కు తెగిన ప్రతి టికెట్ సిద్దు పేరు మీదే. రా ఏజెంట్ల కాన్సెప్ట్ కి కామెడీ జోడించాలని చూసిన భాస్కర్ దాన్ని సీరియస్ గా చెప్పలేక, నవ్విస్తూ మెప్పించలేక తడబడటంతో నెగటివ్ ఫీడ్ బ్యాక్ తప్పలేదు. టిల్లు తర్వాత చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్న సిద్దు ఇలాంటి కథను ఎంచుకోవడం ఆశ్చర్యం కలిగించే విషయమే.

## యాంకర్ అబ్బాయికి భలే మంచి ఛాన్స్

రేపు విడుదల కాబోతున్న అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మొదటి టికెట్ ని రామ్ చరణ్ కొన్న వీడియో బయటికొచ్చాక ప్రమోషన్స్ పరంగా మంచి బూస్ట్ దక్కినట్టయ్యింది. యాంకర్ ప్రదీప్ సోలో హీరోగా నాలుగేళ్ళ క్రితం 30 రోజుల్లో ప్రేమించడం ఎలా చేశాడు. నీలి నీలి ఆకాశం పాట పుణ్యమాని ఓపెనింగ్స్ దక్కడంతో పాటు డీసెంట్ టాక్ తో కమర్షియల్ గా నిర్మాతను గట్టెక్కించింది. మళ్ళీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ డెబ్యూ మూవీ టైటిల్ తో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. కామెడీ గురించి ప్రీ రిలీజ్ టాక్ పాజిటివ్ గా ఉన్న నేపథ్యంలో అదే రేపు పబ్లిక్ నుంచి కూడా వచ్చిందంటే సుడి తిరిగినట్టే. అసలు పాయింట్ ఇది కాదు. టఫ్ కాంపిటీషన్ ఇస్తాయనుకున్న జాక్, గుడ్ బ్యాడ్ అగ్లీలకు మిశ్రమ స్పందన రావడం అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయికి కలిసి వచ్చేలా ఉంది. గురువారమే వచ్చిన మొదటి రెండు సినిమాలు బడ్జెట్, కంటెంట్ పరంగా చాలా పెద్దవి. సిద్దు జొన్నలగడ్డ, అజిత్ లతో పోలిస్తే ప్రదీప్ చిన్నవాడు. ఇమేజ్ లోనూ సరితూగడు. సో కంటెంట్ తో మెప్పించాల్సిందే. ట్రైలర్ చూస్తే ప్రామిసింగ్ గానే అనిపించింది. మ్యాడ్ స్క్వేర్ తర్వాత బాక్సాఫీస్ వద్ద ఖాళీ ఏర్పడింది. యూత్, ఫ్యామిలీస్ ఎంజాయ్ చేయడానికి సరైన ఆప్షన్ లేదు. ఈ గ్యాప్ ని కనక ప్రదీప్ వాడుకుంటే ఒక రోజు అటుఇటుగా అయినా థియేటర్ పికప్ చూడొచ్చు. ఎలాగూ చేతిలో ఒక వారం టైం ఉంటుంది. ఏప్రిల్ 17 ఓదెల టూ , 18 అర్జున్ సన్నాఫ్ వైజయంతి వస్తున్న నేపథ్యంలో మాస్ జనాల దృష్టి వీటివైపు వెళ్ళిపోతుంది. రెండు రోజుల గ్యాప్ లో 20న సారంగపాణి జాతకం ఉంది. ఆలోగానే అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి పని కానిచ్చేయాలి.



## వీరమల్లు చుట్టూ సమస్యల సైన్యం

ఒకపక్క విడుదల తేదీ మే 9 ముంచుకొస్తోంది. రిలీజ్ కౌంట్ డౌన్ నెల నుంచి 29 రోజులకు తగ్గిపోయింది. ఇంకోవైపు పవన్ కళ్యాణ్ షూటింగ్ రాలేని పరిస్థితిలో ఏదో ఒక సమస్య వెంటాడుతూనే ఉంది. మొన్న సింగపూర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో చిన్న కొడుకు మార్క్ శంకర్ గాయపడి ఆందోళన రేకెత్తిస్తే ఆఘమేఘాల మీద పవన్ అక్కడికి చేరుకొని కుటుంబాన్ని అక్కున చేరుకున్నారు. ఇంకో రెండు మూడు రోజుల్లో తిరిగి రాబోతున్నారు. వచ్చే వారం రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన ఉంది. అందులోనూ పాల్గొనాల్సి రావొచ్చు. ఫ్యామిలీ, కెరీర్ కన్నా పదవి ఇచ్చిన బాధ్యత, రాజకీయం ముఖ్యమంటున్న పవన్ చాలా ఒత్తిడి మీదున్నారు.ఇంకో నాలుగైదు రోజులు డేట్లు ఇస్తే అయిపోతుందనే టాక్ ముందు నుంచి వినిపిస్తూనే ఉంది కానీ చేతిలో ఉన్న అతి తక్కువ టైంలో పోస్ట్ ప్రొడక్షన్ అవగొట్టేసి, ప్రమోషన్లు చేసుకుని హైప్ పెంచడం సాధ్యమేనా అనే ప్రశ్న అభిమానుల నుంచే వస్తోంది. ఎందుకంటే ఇప్పటికే ఆశించిన బజ్ లేదు. ఇదిలా ఉండగా ఓటిటి హక్కులు సొంతం చేసుకున్న అమెజాన్ ప్రైమ్ ఈసారి కూడా థియేటర్ రిలీజ్ వాయిదా అంటే హక్కుల కోసం ఒప్పందం చేసుకున్న సొమ్ముని తగ్గించుకోవడమో లేదా అసలు మొత్తాన్నే రద్దు చేసుకోవడమో చేస్తామని నిర్మాతకు చెప్పినట్టుగా వచ్చిన వార్త ఫ్యాన్స్ లో కలకలం రేపుతోంది. ఏతావాతా చూస్తే హరిహర వీరమల్లు మొదలైనప్పటి నుంచి చిక్కులు వస్తూనే ఉన్నాయి. మొదట కరోనా బ్రేక్ వేసింది. ఆ తర్వాత వర్షానికి సెట్లు కూలిపోయి తీవ్ర నష్టం కలిగింది. ఇంకోసారి ఆర్టిస్టుల డేట్లు దొరక్క షూట్ ఆగింది.